RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 171 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 20, అక్టోబర్ 2022



మరింత పడిపోయిన రూపాయి 5లో



నైజీరియాలో వరదల బీభత్సం 5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

### ప్రపంచ దేశాలకు ధీటుగా

# ఆయుధ బలం

- రక్షణరంగ ఎగుమతులు పెరిగాయి
- డిఫెన్స్ ఎక్స్ పో కొత్త ప్రారంభానికి ప్రతీక
- గాంధీనగర్‌లో ఢిఫెన్స్ ఎక్స్ పో ప్రారంభించిన మోడీ
- మనదేశీయ ఆయుధ సంపత్తి అజేయం
- డిఫెన్స్ ఎక్స్‌పోలో ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్‌పాండే



**గాంధీనగర్,అక్టోబర్19(ప్రజామంటలు):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డిఫెన్స్ ఎక్స్ పో 2022 బుధవారం ప్రారంభించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఢిఫెన్స్ ఎక్స్ పో నాలుగు రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్‌లో రెండు రోజులు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో డిఫెన్స్ ఎక్స్‌పో 2022ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తర గుజరాత్‌లోని దీసాలో కొత్త ఎయిర్ బేస్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఈ డిఫెన్స్ ఎక్స్ పో కొత్త ప్రారంభానికి ప్రతీక అంటూ పేర్కొన్నారు. భారతదేశ రక్షణ ఉత్పత్తి సామర్ధ్యాలను ప్రదర్శించడం దీని ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఎక్స్ పోలో కేవలం భారతదేశానికి మిగతా... 2లో

# కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన దళితనేత
- శశిథరూర్‌పై భారీమెజార్టీతో విజయం
- అభినందనలు తెలిపిన సోనియా,రాహుల్, థరూర్
- కాంగ్రెస్ కార్యాలయం ముందు సంబరాలు



**న్యూఢిల్లీ,అక్టోబర్19(ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో మల్లికార్జున్ ఖర్గే ఘనవిజయం సాధించారు. ఆయనకు 7,897 ఓట్లు పోలయ్యారు. ఆయన ప్రత్యర్థిగా పోటీలో నిలిచిన శశిథరూర్‌కు 1,000 ఓట్లు వచ్చాయి. 416 ఓట్లు చెల్లలేదు. మల్లికార్జున్ ఖర్గే విజయం సాధించడంతో ఆయనకు అభినందనలు వెల్లువెత్తాన్నాయి. ఏఐసీసీ కార్యాలయం బయట సంబరాలు మొదలయ్యాయి. కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జున్ ఖర్గేకు శశిథరూర్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. నిజమైన పార్టీ పునరుద్ధరణ పక్రియ ఈరోజుతో మొదలైనట్లు నేను నమ్ముతున్నాను అని శశిథరూర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన ఖర్గేకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితర ప్రముఖులు అభినందనలు తెలిపారు. నెహ్రూ-గాంధీ కుటుంబ సభ్యులు కానివారు కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపడుతుండటం 24 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. ఈనెల 17వ తేదీన అధ్యక్ష ఎన్నికల పోలింగ్ జరిగింది. పోలింగ్ అనంతరం ఆయా రాష్ట్రాల నుంచి బ్యాలెట్ పెటటెలను న్యూఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఉంచారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన మిగతా... 2లో



## హైదరాబాద్‌కు కెసిఆర్

- ప్రగతి భవన్‌లో అధికారులతో అత్యసవర సమీక్ష

**హైదరాబాద్,అక్టోబర్19(ప్రజామంటలు):** ఢిల్లీ పర్యటన ముగించుకుని హైరాబాద్ చేరుకున్న సిఎం కెసిఆర్ ప్రగతిభవన్‌లో అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులు తక్షణమే రావల్సిందిగా సీఎంవో అదేశాలు జారీ చేశారు. ఢిల్లీ నుండి క్యాంప్ ఆఫీసు చేరుకున్న వెంటనే కేసిఆర్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, మునుగోడులో ఉప ఎన్నికల ప్రచారం, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు పలు అంశాలపై చర్చలు మిగతా... 2లో



## ఇంకా అజ్ఞాతంలోనే మావోయిస్టులు..!

- మావోయిస్టు రహితంగా రాష్ట్రం
- ఏరివేత చర్యలు కొనసాగుతున్నాయన్న డిజిపి
- పోలీసు అధికారులతో సమీక్షించిన మహేందర్ రెడ్డి

**ములుగు,అక్టోబర్19(ప్రజామంటలు):** రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత రాష్ట్రంగా కొనసాగించేందుకు తెలంగాణ, ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో యాంటీ మావోయిస్టు ఆపరేషన్లు చేపట్టామని డీజీపీ మహేందర్ రెడ్డి చెప్పారు. రాష్ట్రానికి చెందిన కొంతమంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలోనే ఉండిపోయారని తెలిపారు. మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీలోని 130 మంది తెలంగాణలో ఉన్నారని, వారంతా జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. పోలీసుల ఎదుట లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలను అందిస్తామని స్పష్టం చేశారు. నాలుగు జిల్లాల పోలీసు అధికారుల సేవలు బాగున్నాయని కితాబునిచ్చారు. మావోయిస్టుల కదలికలపై కూడా డీజీపీ మహేందర్‌రెడ్డి సమీక్షించారు. ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, భద్రాద్రి ప్రాంతాల పోలీసు అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మావోయిస్టుల కదలికలపై యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోందని, అంతర్రాష్ట్ర బలగాలతో జాయింట్ ఆపరేషన్ జరుతోందని డీజీపీ చెప్పారు. 60 ఏళ్లు పైబడ్డ మిగతా... 2లో



## ఖర్గేను అభినందించిన సోనియా

- నేరుగా ఇంటికి వెళ్లి విషెస్ చెప్పిన అధినేత్రి
- తనను కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఖర్గే కృతజ్ఞతలు
- 26న అధ్యక్ష బాధ్యతలు చేపడతారన్న సూర్జేవాలా

**న్యూఢిల్లీ,అక్టోబర్19(ప్రజామంటలు):** కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గేకు సోనియా గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్ష ఫలితాలు వెలువడిన అనంతరం రాజాజీ మార్గ్ లోని ఖర్గే ఇంటికి వెళ్లిన సోనియా ఆయనకు అభినందనలు చెప్పారు. కాంగ్రెస్ మిగతా... 2లో

## తండ్రీకొడుకులవి డొల్ల మాటలు..

- టీఆర్ఎస్ పార్టీని బొందపెట్టడానికే రాజగోపాల్ రాజీనామా
- ప్రచారంలో ఎంపి అర్వింద్ విమర్శలు



**నల్లగొండ,అక్టోబర్19(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లు డొల్ల మాటలు చెబుతున్నారని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. టీఆర్ఎస్ పార్టీని బొందపెట్టడానికే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసి.. మునుగోడులో ఉపఎన్నిక వచ్చేలా చేశారని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడులో బీజేపీ నిర్వహించిన రోడ్ షోలో అరవింద్ పాల్గొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మిగతా... 2లో

## రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది

మంత్రులంతా మునుగోడులోనే మకాం

హెచ్చార్సీలో బిసి జెఎసి నేత ఫిర్యాదు

**హైదరాబాద్,అక్టోబర్19(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వదిలేసి మునుగోడు నియోజకవర్గంలో మిగతా... 2లో



## ఎన్నికల బ్యాలెట్‌లో అన్యాయం

- జాతీయపార్టీగా కాంగ్రెస్‌ను విస్మరించారు
- మండిపడ్డ పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్,అక్టోబర్19(ప్రజామంటలు):** ఎన్నికల బ్యాలెట్ లో అన్యాయం జరిగిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ పార్టీలకు బ్యాలెట్‌లో మిగతా... 2లో

## నరేశ్ కిడ్నాప్‌ను ఛేదించిన ధర్మపురి పోలీసులు

**ధర్మపురి, అక్టోబర్ 19 (ప్రజా మంటలు):** ధర్మపురిలో మొన్న జరిగిన కిడ్నాప్ వ్యవహారాన్ని పోలీసులు ఛేదించి, నిందితులను ధర్మపురి ఎస్ ఐ కిరణ్ ఆద్వర్యంలో అరెస్ట్ చేసినట్లు సి ఐ కోటేశ్వర్ తెలిపారు. ధర్మపురికి చెందిన సింగి నరేశ్, ఈ నెల 17వ తేదీన, కోనేరు సమీపం లోని పురోహితుడు పెండ్యాల అశ్విన్ వద్దకు పూజ చేయించుకోవడానికి పోగా, పంబాల యుగేందర్, తుమ్మ ఉపేందర్, ధమ్మన్నపేట గ్రామానికి చేయండిన పులిశెట్టి శ్రవణ్ అనే ముగ్గురు పథకం ప్రకారం, పూజారి అశ్విన్ సహకారంతో సంగి నరేశ్‌ను కిడ్నాప్ చేసినట్లు మిగతా... 2లో






## కేసీఆర్ అవినీతి పాలన అంతం చేస్తాం...

బిజెపిలో చేరిన బూర నర్సయ్య గౌడ్

- పార్టీ కండువా కప్పిన కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్
- కార్యక్రమంలో పాల్గొన్న తరుణ్ చుగ్, కిషన్ రెడ్డి, లక్ష్మణ్

**న్యూఢిల్లీ,అక్టోబర్19(ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నికకు ముందే టీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ బుధవారం బీజేపీలో చేరారు. ఆయన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ చేతుల మీదుగా బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. బూర నర్సయ్యగౌడ్ తో పాటు కాంగ్రెస్ నేత వడ్డేపల్లి నర్సింగ్‌రావు కుమారుడు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, పీసీసీ సెక్రటరీ వెంకటేష్ ముదిరాజ్, టీడీపీ నేత రవిప్రకాశ్ యాదవ్ తదితరులు కాషాయ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కె.లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని మాజీ మిగతా... 2లో

## ప్రజానాడి




## బిజెపి నేతకు కెటిఆర్ ఫోన్‌కాల్

- వైరల్‌గా మారిన వీడియో
- భిన్నంగా స్పందిస్తోన్న నెటిజన్‌లు



**హైదరాబాద్,అక్టోబర్19:** మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలని టీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోంది. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం శాయ శక్తులు ఒడ్డుతున్నారు. ఎంతలా అంటే బీజేపీలో ఉన్న కీలకనేతలకు స్వయంగా ఫోన్లు చేసి మరీ తమకు సపోర్టు చేయాలనేంతగా.. తాజాగా మునుగోడులో ఓ బీజేపీనేతకు కేటీఆర్ చేసిన ఫోన్ కాల్ వీడియో లీక్ అయ్యింది. గెలుపు కోసం కేటీఆర్ బతిమిలాడుతున్న విధానం చూసి అంతా అవాక్కవుతున్నారు. మునుగోడు గెలుపు కోసం టీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తోందని అర్థమవుతోంది. టీఆర్ఎస్.. బీఆర్ఎస్ గా మారుతున్న వేళ ఇంట గెలిచి రచ్చ గెలవాలని కేసీఆర్ చూస్తున్నారు. అందుకే ఎప్పుడూ లేనిది తన ఇద్దరు ఆయువుపట్టులైన కేటీఆర్ హరీష్ లను మునుగోడులో దించేశారు. కేసీఆర్ యే స్వయంగా ఎన్నికల వ్యూహాలు రెడీ చేసి అమలు చేస్తున్నారు. ఇటు బీజేపీ కాంగ్రెస్ పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఎన్నిక దగ్గర పడుతున్న తరుణంలో మునుగోడులో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయి. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఓ బీజేపీ నేతతో ఫోన్‌లో సంభాషించడం రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేటీఆర్ బీజేపీ నేతలను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ బీజేపీ ఆరోపిస్తోంది. కేటీఆర్ సదురు బీజేపీ నేతకు ఫోన్ చేసి మాట్లాడుతూ.. 'రాజగోపాల్ రెడ్డి ఏం చేశాడో మీకు తెలుసు.. ఆయన నిజమైన బీజేపీ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కాదు.. ఈ ఎన్నికల్లో మాకు మిగతా... 2లో

# ఖర్గేను అభినందించిన సోనియా

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఖర్గే సోనియా నివాసానికి వెళ్లి ఆమె ఆశీస్సులు తీసుకుంటారని అంతా భావించారు. ఇందుకోసం ఆయన సోనియాను అపాయింట్ మెంట్ కూడా కోరారని వార్తలొచ్చాయి. అయితే ఎవరూ ఊహించని విధంగా స్వయంగా సోనియానే ఖర్గే నివాసానికి వెళ్లి కొత్త అధ్యక్షుడికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. గాంధీ కుటుంబం నుంచి ఓ వ్యక్తి పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లడం చాలా అరుదు. 2015లో బొగ్గు కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొన్న సమయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ను సోనియా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. తాజాగా కూతురు ప్రియాంక గాంధీతో కలిసి సోనియా పార్టీ నూతన అధ్యక్షుడు ఖర్గే ఇంటికి వెళ్లారు. ఇదిలావుంటే పేద కుటుంబంలో పుట్టిన తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో చిక్కుకున్న ప్రస్తుత తరుణంలో.. పారదర్శక ఎన్నిక ద్వారా పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని చెప్పారు.



ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఖర్గే మీడియాతో మాట్లాడారు.

ఈ ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్న పార్టీ నాయకులతో పాటు అధ్యక్ష స్థానానికి పోటీచేసిన శశిథరూర్ కు అభినందనలు తెలిపారు. తామంతా కలిసికట్టుగా నిరంకుశ కేంద్ర ప్రభుత్వంపై, ఫాసిస్టు శక్తులపై ఉమ్మడి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రక్తం, చెమటతో కాంగ్రెస్ పార్టీని సోనియాగాంధీ దేశవ్యాప్తంగా బలోపేతం చేశారు. ఆమె అధ్యక్షురాలిగా ఉన్న హయాం మాకు స్ఫూర్తిదాయకం. రాహుల్ గాంధీతో కలిసి మేమంతా నడుస్తం. ఆయన నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రను విజయవంతం చేస్తం. పాదయాత్రలో ఉన్నప్పటికీ నాకు ఫోన్ చేసి రాహుల్ అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ లో ప్రతి ఒక్కరు కార్యకర్తల్లా ముందుకు సాగాలి. కలిసికట్టుగా ఫాసిస్టు శక్తులపై పోరాడాలని ఖర్గే పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఖర్గే ఈనెల 26న బాధ్యతలను స్వీకరిస్తారని కాంగ్రెస్ ఎంపీ రణ్ దీప్ సుర్జేవాలా ప్రకటించారు. ఆ రోజున ఆయన మీడియాతో మాట్లాడుతారని వెల్లడించారు.

## నరేశ్ కిడ్నాప్‌ను ఛేదించిన ధర్మపురి పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు తెలిపారు. నరేశ్‌ను చంపాలన్న ఉద్దేశం తోషేక్ ఆశ్రమ్ కు చెందిన ఇండికా కార్‌లో, పూజారి ఇంటి నుండి పూజ చేయించుకుంటున్న సంగి నరేశ్ ను వారి వద్ద గల కత్తి, ఇనుప రాడ్ల తో బెదిరించి, ఇంటిలో కాళ్ళు, చేతులను తాళ్ళతో కట్టేసి, నోటికి ప్లాస్టర్ అతికించి కత్తి, రాడ్లతో కొట్టి బలవంతంగా కారులోతీసుకెళ్లి, పంబాల యుగేందర్ ఇంట్లో బందించినారని, వారు నరేశ్‌ను 3 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని పోలీసులు తెలిపారు. డబ్బులు ఇవ్వకపోయే సరికి నరేశ్ ను చంపి వేయాలనే ఉద్దేశం తో రాత్రి సుమారు 09.30 గంటలకు కారు లో తీసుకుని కొస్నూర్పల్లి వైపు వెళ్తుండగా, వెనుక ఒక కారు వీరిని అనుసరిస్తూ రాగా, వీరిని ఎవరో అనుసరిస్తున్నారనే భయంతో కారును నక్కలపేట, రాజారాం, జైన గ్రామాల మీదుగా కోసునూర్ పల్లి గ్రామం వైపు వెళ్ళే దారిలో కారును, నరేశ్ ను వదిలి పారిపోయారని, వారు తిరిగి ధర్మపురికి వచ్చి, విషయం అశ్విన్ అయ్యవారికి చెప్పి, అతనిని తీస్కుని, ఎక్కడే ఉంటే దొరికిపోతామని అందరు కలిసి పారిపోయినారని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

తమకు అందిన సమాచారం మేరకు, రాయపట్నం చౌరస్తా వద్ద నిందితులను అదుపులోకి తీస్కొని విచారించగా నేరం ఒప్పుకున్నారని, వారి వద్ద నుండి ఒక కత్తి, రెండు ఇనుప రాడ్లు, రెండు మోటార్ సైకిళ్ళు, మూడు చరవాణిలు, వారు ఉపయోగించిన ఇండికా కారు, కార్ లో ఉన్న వస్తువులను పోలీసులు స్వాధీనపరుచుకొన్నారని సి ఐ కోటేశ్వర్ తెలిపారు.





## రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది

(మొదటి పేజీ తరువాయి)

తిష్ట వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజలు కడుతున్న పన్నులతో జీతాలు తీసుకుంటున్న ప్రజాప్రతి నిధులు.. తమ నియోజకవర్గాల్లో సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పదవుల్లో కొనసాగే అర్హత లేదని, వెంటనే వారిని బర్తరఫ్ చేయాలని కోరారు. ఇదే విషయంపై రేపు గవర్నర్ తమిళి సైను కలిసి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికలో విజయం సాధిస్తే, రాబోయే ఎన్నికలపైనా





ఆ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో మునుగోడును సీటును గెలుచుకునేందుకు అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇప్పటికే ప్రచారంలో మరింత స్పీడు పెంచాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు హోరా హోరీగా ప్రచారం చేస్తున్నారు. టీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి పాల్వాయి స్రవంతి, బీఎస్పీ నుంచి అందోజు శంకరాచారి, టీజేఎస్ నుంచి పల్లె వినయ్ కుమార్ బరిలో ఉన్నారు. మునుగోడు ఉప ఎన్నిక బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులు ఉన్నారు. నవంబర్ 3వ తేదీన ఉప ఎన్నిక జరగనుండగా, 6వ తేదీన ఫలితాన్ని వెల్లడిస్తారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారింది.



## ప్రపంచ దేశాలకు ధీటుగా ఆయుధ బలం

(మొదటి పేజీ తరువాయి)

చెందిన కంపెనీలు మాత్రమే పాల్గొంటున్నాయని.. మన శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడమే దీని ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు.



దీనిలో భారత్ సరికొత్త ముఖచిత్రం కనిపిస్తుందన్నారు. సందర్భంగా ప్రధాని మోడీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం చాలా ముందుకు వచ్చిందని.. ఇంతకు ముందు పావురాలను విడిచిపెట్టాం.. ఇప్పుడు చిరుతలను వదులుతున్నామంటూ పేర్కొన్నారు. దిగుమతి కోసం నిషేధించబడే 101 వస్తువుల జాబితాను విడుదల చేయడానికి రక్షణ దళాలు సన్నాహాలు చేశాయన్నారు. దీనితో 411 రక్షణ సంబంధిత వస్తువులను స్థానికంగా కూడా కొనుగోలు చేయవచ్చవచ్చు న్నారు. భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు గత ఎనిమిదేళ్లలో ఎనిమిది రెట్లు పెరిగాయని ప్రధాని మోదీ తెలిపారు. ఇందులో దేశాభివృద్ధి, రాష్ట్రాల భాగస్వామ్యం, యువత కలలు కూడా ఉన్నాయని తెలిపారు.

మొట్టమొదటిసారి భారత నేలలో రక్షణాయుధాలు తయారయ్యాయని తెలిపారు. మన దేశ కంపెనీలు, శాస్త్రవేత్తలు, యువత శక్తి, సర్దార్ పటేల్ గడ్డ నుంచి ఈరోజు మన సత్తా ప్రపంచానికి చాటిచెబుతున్నామని పేర్కొన్నారు. ఇక్కడ తొలిసారిగా 450కి పైగా అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరుగుతున్నాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

### మనదేశీయ ఆయుధ సంపత్తి అజేయం : ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్‌పాండే

గాంధీనగర్,అక్టోబర్19: దేశీయ ఆయుధ సంపత్తిపై ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్‌పాండే విశ్వాసం వ్యక్తం చేశారు. గుజరాత్ గాంధీనగర్‌లో జరుగుతున్న డిఫెన్స్ ఎక్స్‌పో–2022లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఆయుధాలు మిలటరీకి అండగా నిలిచాయని, ఈ ఆయుధ బలంతోనే భవిష్యత్తులో జరిగే యుద్ధంలో విజయం సాధిస్తామని స్పష్టంగా చెప్పగల మన్నారు. దేశీయ సాంకేతికతతో తయారు చేసిన ఆయుధాలు ఫార్వర్డ్ పోస్టుల్లో బాగా పని చేశాయని చెప్పారు. ప్రపంచ మార్కెట్‌లో లభించే ఇతర ఆయుధాల మాదిరిగానే ఇవి కూడా మెరుగైనవన్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తమకు గుణపాఠం చెప్పిందన్నారు. సాధ్యమైనంత వరకు

ఆయుధ సరఫరా గొలుసుపై ఆధారపడకూడదని, స్వావలంబన ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మేక్–1 ప్రాజెక్టుల్లో రెండు, మూడు ప్రాజెక్టులున్నాయని తెలిపారు. వీటిలో లైట్ ట్యాంకులు, సాయుధ వాహనాలు ఉన్నాయని, వీటికి ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమకూరుస్తుందని పేర్కొన్నారు. మేక్–2 కేటగిరిలో 43 ప్రాజెక్టులున్నాయని, వీటిలో 187 పరిశ్రమలు పాల్గొంటున్నాయన్నారు. దీని విలువ రూ.27వేలకోట్లు అని, ప్రధానంగా ఇంప్రూవ్ ఇంటిలిజెన్స్, నిఘా సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టుపై సైతం దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.

## ఎన్నికల బ్యాలెట్‌లో అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

ముందు స్థానం ఉండాలన్నారు. జాతీయ పార్టీల తర్వాత టీఆర్ఎస్ కు 4వ స్థానం కేటాయించాలి కానీ.. టీఆర్ఎస్ కు రెండో స్థానం ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఆల్ఫాబెటికల్ ఆర్డర్ ప్రకారం కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ తర్వాత టీఆర్ఎస్ ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ బ్యాలెట్ లో తప్పిదాలను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ అధికార పార్టీలకు కొమ్ముకాస్తోందన్నారు. పార్టీలపై ఈసీ వివక్ష మంచిది కాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందన్నారు. బీజేపీ వందలాది వాహనాలతో మునుగోడులో ప్రచారం చేస్తుందని రేవంత్ అన్నారు. మంత్రులు ప్రభుత్వ వాహనాలను తెచ్చి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు తమపై భౌతిక దాడులు చేస్తున్నారని... కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేసినా.. ఇంత వరకు పోలీసులు ఏ ఒక్కరిపై కేసులు నమోదు చేయడం లేదన్నారు. వీటన్నిటిని ఎలక్షన్ కమిషన్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు అధికారులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతల వాహనాలనే రెగ్యులర్ గా తనిఖీలు చేస్తున్నారని అన్నారు.

## హైదరాబాద్‌కు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

జరిగినట్లు సమాచారం. అలాగే గొర్రెల పంపిణీకి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించిన అంశంపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు హైదరాబాద్, సైబరాబాద్ సీపీ సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కేసీఆర్ చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న సీఎం కేసీఆర్.. నేరుగా అధికారులతో సమావేశమయ్యారు. ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు హాజరైన సీఎం కేసీఆర్, అక్కడ్నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేసీఆర్ పలువురు రైతు సంఘాల నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, పలువురు ఎంపీలతో చర్చలు జరిపారు. బీఆర్ఎస్, టీఆర్ఎస్ కార్యాలయాల పనులను కేసీఆర్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖతో కూడా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరిపాలన, ప్రభుత్వ పథకాల ప్రచారం, నిధుల సమీకరణపై సీఎస్ సోమేశ్ కుమార్‌తో హస్తినలోనే సీఎం సమీక్షించారు.

## తండ్రీకొడుకులవి డొల్ల మాటలు..

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేసేందుకు... కేంద్రం ఇస్తున్న నిధులను పక్కదారి పట్టించి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ హిట్లర్ లెక్క పాలన చేస్తుండని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఎక్కడికిపోయినా తెలంగాణ సాధించి 9 ఏళ్లు గడిచిందని చెప్పుకుంటున్నారు కాని.. రాష్ట్రంలో అభివృద్ధిని శూన్యం చేశారని అరవింద్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాలను భ్రష్టు పట్టించారని అరవింద్ అన్నారు. ధరణి పోర్టల్ పేరుతో రైతులను ఆగమానం చేశారన్నారు. మూసీ ప్రక్షాళన కోసం కేంద్రం ఇచ్చిన నిధులను కేసీఆర్ కుటుంబం మింగేసిందని దుయ్యబట్టారు. కేసీఆర్, కేటీఆర్, కవిత కలిసి డ్రగ్స్, గంజాయి దందాలు చేస్తున్నారని.. ఆ లెక్కలు త్వరలోనే బయటకు వస్తాయన్నారు. రాష్ట్రంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి.. మునుగోడులో రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను ఎంపీ అరవింద్ అభ్యర్థించారు. ఇదిలావుంటే శ్రీలంకను అప్పటి అధ్యక్షుడు రాజపక్స దోచుకున్నట్లు తెలంగాణను సీఎం కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ తప్పదని విమర్శించారు. మునుగోడులో బీజేపీ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. తన తండ్రి కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. కోవిడ్ టైంలో కేంద్రం పేదలకు ఉచిత బియ్యం పంపిణీ చేసినట్లు వివరించారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డి 50వేల మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో వివేక్ వెంకటస్వామి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీజేపీకి ఓటెయ్యాలని కోరారు. కేంద్రం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి జరగాలంటే బీజేపీకి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్‌లో అక్రమాలు జరిగాయని శశిథరూర్ వర్గం ఆరోపించింది. కాంగ్రెస్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లింది. లక్నోలో లేని డెలిగేట్ల ఓట్లు పోలయ్యాయని, యూపీ నుంచి పోలైన అన్ని ఓట్లను చెల్లనివిగా పరిగణించాలని కోరింది. మొత్తంగా సోనియా గాంధీ స్థానంలో కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టబోయేది ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా



మల్లికార్జున ఖర్గే ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ఎంపీ శశిథరూర్‌పై ఆయన విజయం సాధించారు. ఈనెల 17న ఎన్నికలు జరగ్గా బుధవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. 137 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ చరిత్రలో అధ్యక్ష పదవికి ఆరుసార్లు మాత్రమే ఎన్నిక జరగడం విశేషం. ఈ ఎన్నికల్లో పార్టీ సీనియర్ నేతలు శశిథరూర్, మల్లిఖార్జున ఖర్గే పోటీపడ్డారు. అయితే, ఈ ఎన్నికల్లో ఖర్గే విజయం సాధించి పార్టీ పగ్గాలు చేపట్టబోతున్నారు.

## కేసీఆర్ అవినీతి పాలన అంతం చేస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. టీఆర్ఎస్ ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రలోని బీజేపీ ప్రభుత్వ చొరవతోనే భువనగిరి పార్లమెంట్



నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానన్నారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో ముందుకు పోతానని చెప్పారు. 'అందరి తెలంగాణ, అభివృద్ధి తెలంగాణ' కోసం పనిచేస్తానని వెల్లడించారు. కొందరి కోసమే తెలంగాణ ఏర్పడలేదన్నారు. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తేవడానికి కృషిచేస్తానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ అన్నారు. తెలంగాణలో ప్రజల ఆకాంక్షలతో కూడిన ప్రభుత్వం ఏర్పాటు అవసరమని చెప్పారు. మునుగోడులో బీజేపీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన దళిత బంధు ,దళితులకు మూడెకరాల భూమి హామీలను ఇంత వరకు నెరవేరలేదన్నారు. తెలంగాణాలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి జరగటం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంద న్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తెలంగాణలో కుటుంబ పాలన ,అవినీతి పాలన, నియంత పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఈ నెల 15న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ టీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ సీఎం కేసీఆర్ కు లేఖ పంపారు. 2009 నుంచి తెలంగాణ ఉద్యమం, పార్టీ ప్రస్థానంపై లేఖలో ప్రస్తావించారు. 2019లో ఎంపీగా ఓడిన తర్వాత చాలా అవమానాలను ఎదుర్కొన్నానని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో బూర నర్సయ్య గౌడ్ క్రియాశీలక పాత్ర పోషించారు. 2013 సంవత్సరంలో టీఆర్ఎస్‌లో చేరిన ఆయన.. 2014 లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. బూర నర్సయ్య గౌడ్ వృత్తిరీత్యా వైద్యుడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. నర్సయ్య గౌడ్ 2013లో టీఆర్ఎస్‌లో చేరారు. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి భువనగిరి పార్లమెంట్‌కు పోటీ చేసి గెలుపొందారు. ఎంపీ హోదాలో స్టాండింగ్ కమిటీ ఆన్ లేబర్, పార్లమెంటరీ కమిటీ ఆన్ వెల్ఫేర్ ఆఫ్ ఓబీసీస్, కన్సల్టేటివ్ కమిటీ ఆన్ మినిస్టీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ సభ్యుడిగా పనిచేశారు. 2019లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతిలో ఓడిపోయారు. అయితే టీఆర్ఎస్‌తో ఉన్న సుదీర్ఘబంధాన్ని తెంచుకుని అక్టోబర్ 15న టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. నర్సయ్య గౌడ్, టీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తూ సీఎం కేసీఆర్ కు ఓ లేఖ కూడా రాశారు. పార్టీలో 2019 నుంచి తీవ్ర అవమానాలకు గురయ్యాయని అందులో పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువచ్చే పరిస్థితే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు సీఎం అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించినా అది సాధ్యం కాలేదన్నారు. తాను ఏనాడూ పైరవీల కోసం ప్రయత్నించలేదని తెలిపారు. సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులంటే తనకు అభిమానమని, కానీ.. అభిమానానికి, బానిసత్వానికి చాలా తేడా ఉందని పేర్కొన్నారు. వ్యక్తగతంగా ఎన్నో అవమానాలు పడ్డా, అవకాశాలు రాకున్నా ఫర్వాలేదని, కానీ.. అట్టడుగు వర్గాల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువచ్చే అవకాశమే లేనప్పుడు పార్టీలో కొనసాగడం అర్థరహితమని తెలిపారు. రాజకీయ వెట్టి చాకిరీనితెలంగాణ ప్రజలు ఎక్కువ కాలం భరించలేరన్నారు. మాజీ ఎంపీనైన తనను మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఒక్కసారి కూడా సంప్రదించలేదని తప్పుబట్టారు. నియోజకవర్గంలో జరిగిన ఆత్మగౌరవ సభల విషయంపై తనకు ఉద్దేశపూర్వకంగానే సమాచారం ఇవ్వలేదని నర్సయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## బిజెపి నేతకు కెటిఆర్ ఫోన్‌కాల్

(మొదటి పేజీ తరువాయి)

సహకరించండి.. మునుగోడులో గెలిచినంత మాత్రాన రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు.. పోయేది ఏం లేదు.పనిచేశాకే ఓట్లు అడుగుతున్నాం.. కలిసి పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం.. మునుగోడులో మీరు బలమైన నేత అని తెలుసుకొని ఫోన్ చేశా' అంటూ కేటీఆర్ ఫోన్ లో సంభాషించారు.అయితే రైతు బంధు స్కీం బాగాలేదని.. కౌలురైతులకు ఇవ్వకుండా బడా రైతులకు ఇవ్వడం సరికాదని సదురు బీజేపీ నేత కౌంటర్ ఇచ్చాడు. పించన్లు భరగీథ పథకం బాగుందని అన్నారు. ఇదంతా పక్కనున్న వారు దాన్ని వీడియో తీసి బీజేపీ నేతలకు ఇవ్వడంతో అది వైరల్ అయ్యింది. ఇక అలాంటిదేం లేదని.. చేనేత నాయకుడితో కేటీఆర్ మాట్లాడారని.. అందులో తప్పేం లేదని టీఆర్ఎస్ బుకాయిస్తోంది. అయితే మంత్రి కేటీఆరే స్వయంగా బీజేపీ నేతకు ఫోన్ చేసి మాట్లాడడం.. తమకు సహకరించాలంటూ కోరడం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వీడియో వైరల్ అవుతోంది.మునుగోడు నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత జగన్నాథంతో మంత్రి కేటీఆర్ మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కేటీఆర్ తో మాట్లాడిన వీడియో వైరల్ కావడంతో చాలా మంది తనకు కాల్ చేసి అభినందించారని జగన్నాథం తెలిపారు. తనకు అండగా ఉంటానని హామీ ఇచ్చారన్నారు. మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి స్వయంగా వచ్చి తనను అభినందించారని చెప్పారు. కరోనా సమయంలో వందల మందిని రాజగోపాల్ రెడ్డి సొంత డబ్బులతో ఆదుకున్నాడని జగన్నాథం గుర్తుచేశారు.

## ఇంకా అజ్ఞాతంలోనే మావోయిస్టులు..!

(మొదటి పేజీ తరువాయి)

మావోలు అనారోగ్యంతో బాధపడుతున్నారని, లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ములుగు జిల్లా వెంకటపూర్‌లో నాలుగు జిల్లాలకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారులతో డీజీపీ మహేందర్ రెడ్డి సమావేశమయ్యారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి డీఐజీ నాగిరెడ్డి, కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లా పోలీసు అధికారులు హాజరయ్యారు.



టీఆరెఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ సతీమణి అరుణ సమక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ 10వ వార్డ్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు గంజి దాసు, వారి అనుచరులు కాంగ్రెస్ నుండి టీఆరెఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి టీఆరెఎస్ పార్టీ లోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో 9, 10 వార్డులలో వరంగల్ మేయర్ గుండు సుధారాణితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట ఉన్న స్థానిక కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు

## తాటిచెట్టు పైనుండి పడి
# గీత కార్మికుడు మృతి

**మెటుపెల్లి అక్టోబర్ 19 (ప్రజా మంటలు):** మెటుపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన మెరుగు అంజా గౌడ్ (55) సంవత్సరాల గీత కార్మికుడు కల్లు



తీసేందుకు తాడి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు మోకు తాడు జారీ కింద పడి తలకు తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. అంజగౌడ్ కు ఒక భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## జాబితాపూర్ పాఠశాలకు
# వంట పాత్రల వితరణ

**జగిత్యాల రూరల్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ జాబితాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు



రూ. 10,015 పదివేల పదిహేను రూపాయల విలువ వంట పాత్రలను అందజేసిన గ్రామ సర్పంచ్ అంకం మమత-సతీష్. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిత్తారి స్వప్న-శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసింహారావు, మల్లారెడ్డి ఉపాధ్యాయులు వార్డు సభ్యులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా పొలాస సహస్ర లింగాల దేవాలయంలో కళ్యాణ మండపము నిర్మాణానికి రూ. 11, 116 సమర్పించిన లక్షేటిపేట వాస్తవ్యులు వూత్తూరి వేణు రజిత దంపతులు. వారికి సహస్ర లింగేశ్వర స్వామి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని శేష వస్త్రంతో సన్మానం, సహస్ర లింగాల దేవాలయం మెమెంటో అందజేసిన పొలాస సహస్ర లింగాల దేవాలయం వ్యవస్థాపకులు (9247297822) నలమాస గంగాధర్.

# పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ఫ్లాగ్ డే

- విద్యార్థిని, విద్యార్థులకు ఓపెన్ హౌస్
- అమరుల త్యాగాలు స్ఫూర్తివంతమన్న అధికారులు

**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ భాగంగా జిల్లా ఎస్పి సింధుశర్మ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరుల త్యాగాలను స్మరిస్తూ ఫ్లాగ్ డే సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆర్ ఐ అడ్మిన్ వామనమూర్తి, వివిధ పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు పోలీస్ విధులు మరియు పోలీసులు ఉపయోగిస్తున టెక్నాలజీ, ఆయుధలు, పోలీస్ స్టేషన్ ఆవరణ, ఎస్హెచ్ఓ రూమ్, స్టేషన్ రైటర్, లాక్ అప్స్, రిసెప్షన్, ఇన్చార్జి రూమ్, టెక్ టీం రూమ్, తదితర పరిసరాలను మరియు విహెచ్ఎఫ్ వైర్లెస్ సెట్, ఆన్టెన్లో చూపించి వారు నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్లో దరఖాస్తు రాగానే విచారణ చేసి ఏవిధంగా కేసు నమోదు చేయడం జరుగుతుంది మరియు నిందితులను అరెస్టు చేయడం, కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి వివరించడం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి చాలనాలు విధించే పద్ధతి షీ టీమ్ పైన అవగాహన కల్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఉపనస్ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ వామనమూర్తి మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో వినియోగించే ప్రతి ఆయుధం పల్ల విద్యార్థులలో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఓపెన్ హౌస్ ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పలు రకాల



ఆయుధాలు, వాటి పేర్లు, వినియోగం, గురించి వివరించారు. ప్రజల సేవ కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారి త్యాగాలను స్మరిస్తూ ఉండాలని అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని
# కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**హుజురాబాద్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కొంతమంది కబ్జాదారుల ఇట్టి స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఇట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ కళాశాల మైదానానికి సంబంధించిన సర్వే నంబర్ 125 లో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ రాత్రిపూట ఎవరూ లేని సమయంలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఇట్టి స్థలాన్ని ఎలా అయినా సొంతం చేసుకోవాలని తమదే అని తప్పుడు పత్రాలతో ఈ స్థలం తమదే అని సదురు వ్యక్తి కళాశాల ప్రిన్సిపల్ పై మరియు మున్సిపల్ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ దౌర్జన్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఇట్టి విషయం విద్యార్థి సంఘాల దృష్టికి రాగా అఖ పక్ష విద్యార్థి సంఘ నాయకులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఇట్టి నిర్మాణాలను కూల్చివేసి పనులను నిలిపివేయడం జరిగింది. ఇట్టి నిర్మాణాలు మళ్లీ పునరావృతం అయితే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మరియు ప్రజాసంఘాల తో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి ప్రభుత్వ కళాశాల మైదానాన్ని కాపాడుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష విద్యార్థి సంఘం నాయకులు టేకుల



శ్రావణ్, కొలుగూరి సూర్య కిరణ్, లంక దాసరి కళ్యాణ్, మొలుగూరి హరికృష్ణ, రామారపు వెంకటేష్, కేశబోయిన రాము, చల్లూరి విష్ణువర్ధన్, నీర్ల అరవింద్, రమేష్ అనిల్ పాల్గొన్నారు.

# వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేపట్టాలి

- ఎన్పిఆర్డీ ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఎ.డి. కి వినతిపత్రం

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికలాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి నిర్వహించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డీ) జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి బిట్ల గణేష్ బుధవారం రోజున ఎన్పిఆర్డీ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఎ.డి జయంతి కి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 4% వికలాంగుల రిజర్వేషన్లు మరియు బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి వాటిని భర్తీ చేయాలని కోరుతూ సంబంధిత జీవో కాపీలని జతపరుస్తూ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా. కె. వాసుదేవరెడ్డి లేఖలు వ్రాసి దాదాపు రెండు నెలలు కావస్తుందని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటి వరుకు జిల్లాలో ఎన్ని బ్యాక్ లాగ్ ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయో వివరాలు ఇవ్వాలని తెలిపారు. సీఎం కేసీఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన నియమకాల హామీని నెరవేర్చాలని, అర్హులైన వికలాంగ నిరుద్యోగులందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తీవ్రవైకల్యం ఉన్న వికలాంగులకు మోటరైజ్డ్ వెహికిల్స్ ఇవ్వాలని అన్నారు. వికలాంగులు వారి సమస్యలు చెప్పుకునేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణితో సంబంధం లేకుండా, ఇతర జిల్లాలో నిర్వహిస్తున్న మాదిరిగా



జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారంలో ఒక రోజు వికలాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోట సురేందర్, పట్టణ కార్యదర్శి ఉప్పరి వేణు పాల్గొన్నారు.

# ఇక వ్యవసాయంలో డ్రోన్ యంత్రాలు

**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు బ్యూరో):** వ్యవసాయాన్ని సాంకేతికంగా మరింత ముందుకు తీసుకుపోయే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం డ్రోన్ యంత్రాలను ఈ సంవత్సరంలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వ మీడియా వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నో యంత్రాలను ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని సులభతరం చేసిన ప్రభుత్వాలు డ్రోన్ లాంటి యంత్ర పరికరాలను వ్యవసాయంలో ఉపయోగించే ఉపయోగించడం ప్రగతి కరమైన చర్యగా భావించవచ్చు. వ్యవసాయంలో డ్రోన్ యంత్రాలు వాడడం ద్వారా పై నుండి పంటలపై క్రిమిసంహారక మందులు పిచికారి చేయడం ఎంతో సులభతరమైన కావడమేకాకుండా ఒక పద్ధతి ప్రకారం క్రిమిసంహారక మందులు పిచికారి జరుగుతుంది. అయితే ఇందుకోసం రైతులు ప్రభుత్వ అధికారులు సాంకేతిక నిపుణులు ఇచ్చే సలహాలను సూచనలు పాటించవలసిన అవసరం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఈ డ్రోన్ యంత్రాలు రైతులకు ఎలా అందుబాటులోకి వస్తాయి అన్నది తెలియాల్సిన ప్రశ్న. ప్రభుత్వమే ముందు పైలెట్ ప్రాజెక్టుగా వ్యవసాయంలో డ్రోహి యంత్రాలను వాడడం చేపట్టే అవకాశం ఉన్నట్లు కూడా తెలుస్తున్నది. దీని



యొక్క ఫలితాన్ని బట్టి దేశమంతా ఈ విధానాన్ని ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.

జనగామ ఎంసిహెచ్ హాస్పిటల్ లో దక్షత ప్రోగ్రాం హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఐడెంటిఫికేషన్ ట్రైనింగ్ ఏఎన్ఎం లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్. పాల్గొన్న ముఖ్యఅతిథిగా డాక్టర్ పి. సుగుణాకర్ రాజు, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ కరుణశ్రీ, డాక్టర్ ప్రియాంక.





జగిత్యాల మండలం పొలాస గ్రామ శివారులో లలిత మాత దేవాలయంలో బుధవారం హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం కన్వీనర్ సంఘనపట్ల నరేంద్ర శర్మ బృందం చే హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం నిర్వహించారు. పాల్గొన్న వారందరికి ఆలయ నిర్వాహకురాలు స్వరూప అమ్మవారి జ్ఞాపకాలను అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## శ్రీ వాణి కళాశాలలో సైబర్ నేరాలపై
# అవగాహన కార్యక్రమం

**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీవాణి సహకార జూనియర్ కళాశాలలో ఎస్పీ సింధు శర్మ ఆదేశాలతో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు ,సైబర్




క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 19 3 0 డయల్ 100 ప్రాధాన్యత గూర్చి వివరించి సైబర్ సమస్యలపై విద్యార్థినిలు ధైర్యంగా టోల్ ఫ్రీ కి గాని 100 గాని సమాచారం తెలిపినట్లైతే వెంటనే సహాయం అందుతుందని అన్నారు. మొబైల్ ఫోన్ లో వచ్చే ఫేక్ లింకులను ఓపెన్ చేయకూడదని సూచించారు. విద్యార్థులు ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ వాడకానికి, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వలి బేగ్, మహిళా పోలీసులు సౌజన్య, పూజిత అధ్యాపక బృందం జే. రంగారెడ్డి, పి. సుధీర్, రాజేంద్ర శర్మ విద్యార్థినీలు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, జెడ్.పి.హెచ్.ఎస్. పురాణపేట స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

## ములుకనూర్ సొసైటీలో
# పత్తి కొనుగోళ్ళు ప్రారంభం

### క్వింటాల్ పత్తి ధర రూ. 7800

**భీమదేవరపల్లి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** ములుకనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి బుదవారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ పత్తి రైతులు దళారుల చేతిలో పడకుండా సొసైటీలో అమ్మితే సభ్యులకు గిట్టుబాటు ధర లభిస్తుందని చెప్పారు. సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తాహసిల్దార్ రవికుమార్ జన్మదిన వేడుకలు

**చిగురుమామిడి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలోని డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న



రవికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ జన్మదినం వేడుకల సందర్భంగా వీఆర్ఏల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వీఆర్ఏలు తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. డిప్యూటీ తాహసిల్దార్ రవికుమార్ కు తాహసిల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. లు, రాజు, శైలజ, తాహసిల్దార్ సిబ్బంది భగత్, శ్వేత, వీఆర్ఏల సంఘం అధ్యక్షులు కూన రాజేందర్, అంద రవీందర్, బూడిద సత్తయ్య, మేదిని శ్రీకాంత్, శ్వేత, రాజు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో నేతల ప్రచార జాతర!

మునుగోడు ఉపఎన్నిక ప్రచారానికి రోజులు దగ్గర పడుతున్న వేళ..అక్కడ నేతలంతా హాడవిడి చేస్తున్నారు. బహుశా ఏ ఉప ఎన్నికలో కూడా బహుశా ఇంతమంది నేతలు పాల్గొని ఉండరు. అలాగే మునుగోడు చేసుకున్న అదృష్టమేమో..నేతలంతా ఇక్కడే వాలుతున్నారు. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఇక్కడే మకాం వేశారు. బిజెపి నుంచి కూడా నేతలంతా ఇక్కడే రోడ్ షోలు చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి మాత్రం కొందరు నేతలు మాత్రమే వచ్చీ పోతున్నారు. మునుగోడు దశ మారుతుందో లేదో కానీ మారాజులంతా గల్లీల్లో తిరుగుతూ పోతున్నారు. పరస్పర విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. తిట్టి పోసుకోవడానికి వచ్చిన అవకాశంగా భావిస్తున్నారు. ప్రజలు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఎవరేం చెప్పి నా వింటున్నారు. ఔనని కాదని అనడం లేదు. డబ్బులు ఎవరు ఎంత ఇస్తారా...ఎవరు మందు పోస్తారా.. ఎవరు విందు భోజనానికి పిలుస్తారా అన్నది మత్రం లెక్కలేసుకుంటున్నారు. లేని వ్యక్తిగత సమస్యలు చెప్పి పదోపరకో లాగేసుకుంటున్నారు. మొత్తంగా అధికార టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల రణగొణ ధ్వనులతో మునుగోడు జాతరలా మారింది. నాయకలు, పార్టీల జాతరగా కనిపిస్తోంది. వచ్చే నెల 3న ఎన్నిక జరుగనుండగా 6న కౌంటింగ్ జరుగుతుంది. ప్రచారం గడువు ముంచుకొస్తున్న వేళ అన్ని ఊళ్లు చుట్టి వచ్చేలా...ఇళ్లను చూసి వచ్చేలా నేతలు ఉరకులు పరుగులు తీస్తున్నారు. మరో పది రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను చుట్టేసేందుకు ఆరాటపడుతున్నారు. ఎవరికి వారు తమ పార్టీ నేతలను వెంట పెట్టుకుని ప్రచారంలో దూసుకుని పోతున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మంత్రులు ఇక్కడే మకాం వేశారు. కెటిఆర్ ఇప్పటికే ప్రచారం చేశారు. మిగగతా మంత్రులు కూడా తమకు కేటాయిం చిన ఇలాఖాల్లో ప్రచారం చేస్తున్నారు. చేరికలు, వలసల నివారణ, నియోజకవర్గ వ్యాప్తంగా పనులను సమన్వయం చేసే అంశాలను మరోవైపు మంత్రి పర్యవేక్షిస్తున్నారు. ప్రతీ ఎంపీటీసీ పరిధిలో ఎమ్మెల్యే లేదా మంత్రికి బాధ్యతలు ఇవ్వగా, వారు వారి అనుచరు లు 25 మందికి తగ్గకుండా వచ్చి స్థానికంగా మకాం వేశారు. వీరు ప్రతీరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వారి పరిధిలోని ఓటర్లను కలిసి సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, మునుగోడు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. గ్రామాల్లో సామాజికవర్గాల వారీగా రాత్రివేళ ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉప ఎన్నిక నోటిఫికేషన్ వెలువడడానికి ముందే వ్యూహాత్మకంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించిన రాజగోపాల్‌రెడ్డి చేరికల అంశాన్ని పూర్తిచేసారు. పూర్తిగా ప్రచారానికి ఎక్కవ సమయం కేటా యిస్తున్నారు. తనతో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు, కీలక నేతలను ప్రచారానికి తీసుకెళ్తున్నారు. మండలాల వారీగా బాధ్యతలు తీసుకున్న బీజేపీ నేతలు పూర్తిస్థాయిలో గ్రామాల్లో పనిచేసుకుంటూ పోతున్నారు. ప్రతీ గ్రామంలో ఒక్కో పార్టీ పక్షాన 25 మందికి తక్కువ కాకుండా ప్రచారంలో ఉంటున్నారు. బయటి నుంచి వచ్చిన నేతలు, గ్రామస్థాయి నేతలు కలిసి ప్రచారం చేస్తున్నారు. ఉదయం ఊరంతా కలియతిరుగుతున్న నేతలు రాత్రివేళ అలసట తీర్చుకుని మరుసటి రోజుకు సిద్ధమయ్యేందుకు మద్యంతో ప్రతీరోజు రాత్రి విందు ఇస్తున్నారు. దీంతో పండగ వాతావారణం నెలకొంటోంది. కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ఓటు బ్యాంకు బలంగా ఉన్న గిరిజన ప్రాంతాలు, ఇతర గ్రామాల్లో ఆమె స్వయంగా మహిళా ఓటర్లను టార్గెట్ చేస్తూ పోతున్నారు. మరోవైపు ఆయాపార్టీల విద్యార్థి సంఘం నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. మొత్తంగా మరో 10 రోజులు మాత్రమే గడువు ఉండడంతో నియోజకవర్గంలో ఆయా పార్టీల బడా నేతల ప్రచారం హోరెత్తుతోంది. నవంబరు 1వ తేదీ సాయంత్రం 5గంటలకు ప్రచారం ముగించాల్సి ఉండగా, ప్రధానంగా టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు నియోజకవర్గంలోని ఏడు మండలాలను చుట్టేస్తున్నారు. దీంతో ప్రతీ గ్రామంలో ప్రచారం ఊపందుకుంది. అన్ని పార్టీలు ఓ వైపు చేరికలను ప్రోత్సహిస్తూ, మరోవైపు ప్రచారం సాగిస్తున్నాయి. పార్టీల్లో చేరికల్లో ప్రధానంగా బీజేపీ, టీఆర్ఎస్ బిజీగా ఉండగా, ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా, బడా నాయకులు గ్రామాలకు వచ్చి ఇంటింటి ప్రచారం చేస్తుండటంతో క్యాడర్‌లో జోష్ పెరుగుతోంది. మంత్రులు జగదీష్‌రెడ్డితో పాటు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాసయాదవ్, మల్లారెడ్డి పల్లెల్లోనే మకాం వేసి ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే మంత్రి కేటీఆర్ టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ రోజు చండూరుకు వచ్చి భారీ ర్యాలీలో పాల్గొంటున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం గ్రామాల బాటపట్టారు. బీజేపీ అగ్ర నాయకులు నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలంలోని అన్ని గ్రామాలకు బీజేపీ అగ్ర నాయకులు చేరుకొని ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిరంతరం పల్లెల్లో ప్రచారం సాగిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓ వైపు ప్రచారం చేస్తూ మరోవైపు టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. మొత్తంగా మునుగోడులో నాయకలు జాతర నడుస్తోంది.






## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## నాలాగే ....అవి కూడా

సోను చాలా చక్కగా చదువుకొనే పిల్లవాడు.ఆటల్లో, పాటల్లో,పనిలో అన్నిటిలోనూ ముందుండే వాడు.సోనూ హుషారును చూసి ఊరిలోని వారు ,ఉపాధ్యాయులు మెచ్చుకొనే వారు. సోనూ వాళ్ళ నాన్న సులేమాన్.సులేమాన్ మాంసం అమ్మకాలు చేసే వ్యాపారం చేస్తుండే వారు.తన కొడుకు ఏది అడిగితే అది ఎంతో ప్రేమతో కాదు అనకుండా తెచ్చిచ్చేవారు.అలాగని సోనూ ఎన్నడూ కూడా తన తండ్రిని అనవసరంగా అడిగేవాడు కాదు.



ఒక సారి సులేమాన్ తన దుకాణంలో అమ్మడానికి ఒక పిల్లల కోడిని తీసుకు వచ్చారు.దానిని కొద్ది రోజుల తర్వాత అమ్మడానికి నిర్ణయించుకొని ,వాటిని తన ఇంట్లో పెంచ సాగాడు.సోనూ రోజూ వాటితో ఆడుకునే సమయంలో ఆ కోడి తన పిల్లల దగ్గరకు ఎవరినీ రానిచ్చేది కాదు.ఎవరైనా ఆ వైపుకు వస్తే వారి పైకి వచ్చి ,తన పిల్లలను కాపాడుకొనేది.ఉన్నటుంది ఒక రాత్రి సులేమాన్ తన ఇంట్లో రేపు ఈ కోడిని ,దాని పిల్లలను మాంసం చేసి అమ్మేస్తున్నను అని చెప్పాడు.

అది విన్న సోనూ భాద కలిగి రాత్రికి రాత్రే కోడి పిల్లలను వాళ్ళ నాన్నకు తెలియకుండా ఒక రహస్య ప్రదేశంలో ఉంచేశాడు.ఇంటికి వచ్చిన సులేమాన్ కోడి పిల్లలు మాయమవడం చూసి భరించలేక ఇదంతా ఎవరు చేసి ఉంటారని భాదపడుతుండగా దగ్గరకు వెళ్ళి కూర్చున్న సోనూ"నాన్న మీరు ఏమి అనకపోతే నేనొక విషయం చెబుతాను. ఆ కోడి పిల్లలను దాచింది నేనే, ఎందుకంటే ఆ కోడి తన పిల్లలను చూసుకొనే విధానం చూస్తే నాకు మీరు నన్ను కాపాడే విధానం గుర్తుకు వచ్చేది. అది తన పిల్లలకు ఆహారం తేవడం,వాటిని జాగ్రత్తగా చూసుకోవడం వంటివి చూస్తే నాకు జాలేసి వాటిని ఒక చోట దాచేసాను"అంటూ కన్నీరు ముంచుకొస్తున్న కళ్ళతో నాన్నకు చెప్పగానే సోనూ మాటలు విన్న సులేమాన్ తన కొడుకు మనసు ఎరిగి "ఈ రోజు నేను నీకిచ్చే బహుమానం ఏమిటో తెలుసా?,ఆ కోడి పిల్లలతో పాటూ కోడిని కూడా వదిలేస్తాను అంటూ సోనూను ముద్దాడాడు.

– సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట. 8639635907

## సరిహద్దులు లేని సామాజిక మాధ్యమాలు

సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతూ, నిత్య నూతన ఆవిష్కరణలు చోటు చేసుకుం టున్న తరుణంలో ప్రచార ప్రసార మాధ్యమాలలో విప్లవాత్మక మార్పులు క్షణక్షణం జరుగు తున్నాయి. వాటన్నిటి కన్నా ప్రస్తుతం నిరక్షర గ్రామీణుల నుండి నిరంతర పరిశోధకుల వరకు చేతిలో అందుబాటు లోకి వచ్చాయి. అధునాతన సెల్ ఫోన్లు, వాటి ద్వారా ప్రధాన స్రవంతిలోని మీడియాను మించి సోషల్ మీడియా పని చేయడం సర్వత్రా కనిపిస్తున్నది. చేతిలో సెల్ ఫోన్ లేకుండా, పొద్దున లేచింది లగాయతు, రాత్రి నిద్రించే వరకు, సోషల్ మీడియాలో నిమగ్నం కాని వారు ఉంటారా అన్నది సందేహా త్మకమే. సోషల్ మీడియా అంతగా ప్రభావం చూపుతున్న ఈ రోజులలో ఎన్నికల సంబంధ అంశాలు, వేగవంత ప్రచారాలకు, సమాచార చేరవేతలకు సామాజిక మాధ్యమాల పాత్ర అద్వితీయం, అపూర్వం, అసమానమైంది. గతంలో ఎన్నికలు వస్తున్నాయన గానే గ్రామ గ్రామాన గోడమీద రాతలు ప్రత్యక్ష మయ్యేవి. కాగితాలపైన, ఆపై ప్రింటింగ్ ప్రెస్ ద్వారా ముద్రితాలైన అభ్యర్థుల వివరాలు, వీలేతై ఫోటోలు, ఎన్నికల గుర్తులతో ఇంటింటికీ తలుపులపై, ఆపై జన సమ్మర్ద అనుకూల ప్రదేశాలలో అతికించ బడేవి. తర్వాతి కాలంలో బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, కటౌట్లు, కర పత్రాలు, గోడ పత్రికలు, ఎన్నికల వాగ్దానాల, హామీలతో కూడిన బ్రోచర్లు. అన్ని వనరుల వినియోగం ప్రచారానికి ఉపయోగించడం ఆచరణలోకి వచ్చింది, ఇటీవలి కాలంలో ఎన్నికలలో వీటికి తోడు రికార్డెడ్ వాయిస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రజలకు అభ్యర్థులు స్వయంగా తమ విజ్ఞప్తులను వినిపించడం జరిగింది.

ప్రసార మాధ్యమాలలో స్క్రోలింగ్ లు, యాడ్స్, జన ప్రవంతిలో గల వివిధ పత్రికల పెయిడ్ ఆర్టికల్స్ ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహింప బడేవి. రానురాను ఎన్నికల కమిషన్ దృష్టి అధికమవు తుండడం, శాసన సభలో పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల వ్యయంకు సంబంధించి ఖచ్చితమైన నిబంధన లుండడం, నిర్ణీత ఖర్చుకు సంబంధించి, లక్ష్మణ రేఖ దాటినట్లు రుజువైతే, గెలిచినా పదవి పోవడం ఖాయమని, ఖచ్చితమైన పాటింపులు ఉండడంతో అభ్యర్థులు, వారి అనుచరులు, అభిమానులు, ప్రత్యర్థులు, వారి అనుచర గణాలు, ప్రత్యామ్యాయాలపై దృష్టిపెడు తున్నారు. ఆ లోపునే ఖర్చు చేయడమే కాక నామినేషన్ వేసినప్పటి నుంచి ప్రతిపైసాకు తప్పని సరిగా లెక్క చూపాల్సిందే. అలాగని ఎక్కువ ఖర్చు చేసినా తక్కువ చూపితే సరిపోదు. అభ్యర్థులు వినియోగించే ప్రచార సామగ్రి, ప్రచారానికయ్యే ఖర్చులను, వెంట వచ్చే మద్దతు దారులు, కార్యకర్తలకు టీలు, టిఫిన్లు తదితరమైన వాటికి మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జిల్లా ఎన్నికల అధికారి నిర్ణయిస్తారు. నేటి సమాజంలో ఎన్నికల్లో బాగా ఖర్చు పెట్టగల వ్యక్తులను మాత్రమే పార్టీ అభ్యర్థులుగా ఎంపిక అవుతున్నారు. అవినీతి కూడా కొలమానంలో లేకుండా పోతోంది. దీన్ని కప్పి పుచ్చేందుకు, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా క్షణాలలో వేలాది మందికి గ్రూపుల ద్వారా పోస్టులు శరవేగాన్ని సవాలు చేస్తూ వెళుతున్నాయి.

ఎన్నికలకు 48 గంటలకు ముందుగా ప్రచారం చేయకూడదు. ప్రచార రూపంలో ఎస్ఎంఎస్‌లు కూడా నిషేధ మని నిబంధనలు కఠినంగా ఉన్నాయి. అయినా ప్రధానంగా సాంప్రదాయక ప్రసార, ప్రచార సాధనాలకు పరిమితులు ఉండి, ఉన్నదున్నట్లు ప్రచురించే, ప్రసారం చేసే అవకాశాలు లేని, రాయడానికి, మాట్లాడడానికి వీల్లేని, నిఘంటువు లలో చోటు చేసుకోని, అసభ్య, అమానుష,




అప్రజాస్వామిక భాష రాజ్య మేలుతున్న స్థితిలో సామాజిక మాధ్యమాలు అడ్డూ, అదుపూ లేని నేరుగా, వీడియో, ఆడియో రికార్డింగులు, మార్ఫింగులు, ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్టుగా, వెనువెంటనే సెల్ఫోన్ల ద్వారా గమ్యాలకు చేరుస్తున్నాయి. పొగడ్తలూ, తెగడ్తలూ, సత్, దుష్ప్రచారాలు తేడా లేకుండా, అస్మదీయుల, తస్మదీయులనే భేదాలు లేకుండా ఇష్టా రాజ్యంగా వైరల్ అవుతున్నాయి. పైగా ఎవరి స్వాధీనంలో లేని, పైసా ఖర్చుకాని, నియంత్రణ ఊసే కానరాని సదరు మాధ్యమాల ద్వారా జరుగుతున్న పోస్టింగుల ప్రచార పరంపరనే ప్రస్తుతం ఎన్నికలలో ప్రధాన భూమికలు నిర్వహిస్తు న్నాయి. తామే ఉద్యమాలను, ప్రభుత్వాలను నడిపిస్తున్నామని, ఎవరు గెలవాలో, ఎవరు ఓడలో తమ నిర్ణయానుసారమే జరుగు తుందని భావించే, భ్రమించే, ఆత్మ వంచన చేసుకునే పార్టీల మానస పుత్రికలైన పత్రికలకు, ఛానళ్ళకు సమాంతరాలుగా సామాజిక మాధ్యమాలు పని చేస్తున్నాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## రాజగోపాల్ కోసమే ఉప ఎన్నిక

**గెలిస్తే 3వేల పెన్షన్ ఇప్పిస్తాడా**

**బిజెపి పాలిత ప్రాంతాల్లో పెన్షన్లు ఎందుకు పెంచరు**

**ప్రచారంలో మంత్రి హరీష్ రావు నిలదీత**

**మనుగోడు,అక్టోబర్19:** రాజగోపాల్ రెడ్డి స్వార్థం కోసమే ఉపఎన్నిక వచ్చిందని మంత్రి హరీశ్ రావు చెప్పారు. కోమటిరెడ్డి మళ్లీ గెలిస్తే ఏ లాభమని, టీఆర్ఎస్‌ను తిట్టడం తప్ప చేసేదేంలేదన్నారు. మద్యం, డబ్బుతో గెలుస్తామంటున్న బీజేపీ నేతలకు మునుగోడు



ప్రజలు బుద్ధిచెప్పాలని మంత్రి అన్నారు. ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం మర్రిగూడెం మండలం రాజుపేట గ్రామస్తులతో మంత్రి హరీశ్ సమావేశమయ్యారు. వారితో కలిసి టిఫిన్ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే రూ.3 వేలు పెన్షన్ ఇస్తారా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రంలోనే రూ.700, బీజేపీ పాలిత రాష్ట్రమైన కర్ణాటకలో రూ.600 పెన్షన్ ఇస్తున్నారని చెప్పారు. మరి తెలంగాణలో రూ.3 వేలు ఎలా ఇస్తారన్నారు. కన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజుల చేపిస్తా అన్నాడట.. రాజగోపాల్ రెడ్డి అసుంటోడని ఎద్దేవా చేశారు. ముందు బీజేపీ అధికారంలో ఉన్న రాష్టాల్లో రూ.3 వేలు పింఛన్ ఇచ్చిచూపించాలని డిమాండ్ చేశారు.తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలన్న గిరిజన సోదరుల డిమాండ్‌ను నాడు అధికారంలో ఉన్న టీడీపీ, కాంగ్రెస్‌లు పట్టించుకోలేదని చెప్పారు. కానీ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారన్నారు. దీంతో మొత్తం 3146 మంది సర్పంచులు అయ్యారని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజగోపాల్ రెడ్డి ఈ నాలుగేండ్లలో ఒక్కసారైనా గ్రామానికి వచ్చాడా అన్నారు. కనపడని మనిషి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకంటారా లేక అభివృద్ధి చేసే టీఆర్ఎస్‌ని గెలిపిస్తారా.. ఆగం కాకుండా ఓటెయ్యాలని కోరారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలిపించాలన్నారు. గ్రామాభివృద్ధికి తనది బాధ్యత అని స్పష్టం చేశారు. ఎంబీబీఎస్ కోర్సుల్లో గిరిజనులకు పది శాతం కల్పించామని మంత్రి హరీశ్ రావు అన్నారు. దీంతో 6615 మెడికల్ సీట్లలో 661 సీట్లు ఎస్టీలకు కేటాయిస్తున్నామని చెప్పారు. ఇది టీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి అని వెల్లడించారు. విద్య, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్‌తో గిరిజనులకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 24 గంటలు కరెంట్ ఇచ్చిందని, రూ.2 వందలుగా ఉన్న పింఛన్‌ను రూ.2 వేలు చేసిందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతిరైతుకు రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నారు చెప్పారు. సాగునీటి వసతులు కల్పించడంతో భూమికి బరువైన పంట పండుతున్నదని, రైతులు పండించిన ప్రతీగింజను కొనుగోలు చేశామన్నారు. నియోజక వర్గంలో ప్రభుత్వం వెయ్యి ఇండ్లు ఇచ్చిందని, స్వయంగా కాంట్రాక్టర్ అయిన రాజగోపాల్ రెడ్డి ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదని విమర్శించారు. బీజేపీ మందు సీసాలు, పైసలిచ్చి ఓట్లు కొనాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే శివన్నదూడెం రిజర్వాయర్‌ను పూర్తిచేసి భూమిలోని ఫ్లోరైడ్‌ను తరిమి కొడతామన్నారు. మునుగోడు ప్రజల ఎ÷–లోరైడ్ బాధలు తీర్చడానికి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి హరీష్ రావు అన్నారు. త్వరలోనే శివాన్నగూడెం రిజర్వాయర్?ను పూర్తి చేసి ఫ్లోరైడ్‌ను తరిమికొడతామని చెప్పారు. మర్రిగూడెం మండలం రాజుపేటతండాలో గ్రామస్థులతో ఆయన సమావేశ మయ్యారు. రాష్ట్రంలో అమలువుతున్న సంక్షేమ పథకాలకు కేంద్రం ఒక్కపైసా ఇవ్వడంలేదని ఆరోపించారు. అయితే బీజేపీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని.. అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కృష్ణా జిల్లాలో వాటా తేల్చని బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదని హరీష్ రావు విమర్శించారు. లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా పెట్టుకుని.. నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసే కార్యక్రమాన్ని కేంద్రం ముమ్మరం చేసిందని ఆరోపించారు. బీజేపీ వచ్చాక దేశంలో ఆకలి పెరిగిపోయిందని..పేదరికంలో మనదేశం 107 స్థానంలో ఉందని అన్నారు.

## సామాజికవర్గాలను చేరదీస్తున్న మంత్రి

### పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తున్న జగదీశ్ రెడ్డి

**మనుగోడు,అక్టోబర్19:** మునుగోడులో ఆయా సామాజిక వర్గాలను దగ్గరు తీసే పనిలో మంత్రి జగదీశ్ రెడ్డి బిజీగా ఉన్నారు. గ్రామాల వారిగా సామాజిక వర్గాల జాబితాను దగ్గర పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. అందరికీ అండగా ఉంటున్నామని చెప్ప ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వం మనదే కనుక అందరికీ అందుబాటులో ఉంటామని హామి ఇస్తున్నారు. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ టీఆర్ఎస్ ను అనూహ్యంగా వీడి బీజేపీలో చేరనుండటంతో అధికార పార్టీ కౌంటర్ ఆపరేషన్ ప్రారంభించింది. ఇప్పటికే పల్లె రవికుమార్‌తో ఎంపీపీ అయిన ఆయన భార్యను టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. నర్సయ్యగౌడ్ పార్టీ వీడిన మరుక్షణమే ఆయన సామాజికవర్గానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంకేతాన్ని పంపారు. మంత్రి జగదీష్‌రెడ్డి రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండి పార్టీలో చేరికలను పెద్ద సంఖ్యలో ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికే చండూరు మండలానికి చెందిన ఐదుగురు సర్పంచ్‌లు, మునుగోడు మండలంలో ఒక సర్పంచ్ బీజేపీని వీడి మంత్రి సమక్షంలో టీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు రాజగోపాల్‌రెడ్డి వెంట ఉన్న వారు కొద్దిమంది ఆయనతో పాటు బీజేపీలోకి వెళ్లారు. దీంతో ఆయన వెంట వెళ్లినవారు ఒక్కొక్కరుగా టీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఫలితంగా బీజేపీ క్రమంగా ఖాళీ అవుతున్నది. ఆ పార్టీ ప్రచారాల్లోనూ హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే అత్యధికంగా కనిపిస్తున్నారు.

ఇటీవల చండూరు జడ్పీటీసీ కర్నాటి వెంకటేశాన్ని రాజగోపాల్‌రెడ్డి బలవంతంగా బీజేపీలో చేర్చుకున్నారు. ఆయన తిరిగి టీఆర్ఎస్‌లో చేరారు. ఇక బీజేపీ సీనియర్ నేత, పలివెల సర్పంచ్ గజ్జల బాలరాజుగౌడ్ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మునుగోడు మండలంలో ప్రచారం చేస్తున్న రోజే ఆ పార్టీని విడిచిపెట్టి టీఆర్ఎస్‌లో చేరారు. ఇక ఒకే రోజు అయిదు గ్రామాల సర్పంచ్‌లు టీఆర్ఎస్ పార్టీలో చేరి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి షాక్ ఇచ్చారు. చండూరు మండ లం కస్తాల గ్రామ సర్పంచ్ మెండి



ద్రౌపదమ్మ వెంకట్‌రెడ్డి, నెర్మట గ్రామ సర్పంచు నందికొండ నర్సిరెడ్డి, గుండ్రపల్లి సర్పంచు తీగల సుభాష్, దోనిపాముల సర్పంచ్ తిప్పర్తి దేవేందర్, తుమ్మలపల్లి సర్పంచు కూరపాటి లక్ష్మి టీఆర్ఎస్‌లో చేరిన విషయం తెల్సిందే. కోతులారం సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు జాజులపారిజాత సత్యనారాయణ గౌడ్ దంపతులు కూడా గులాబీ బాటపట్టారు. వీరితోపాటు కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నేతలు, మండలస్థాయి నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ పిల్లలను గాలికి వదిలేశారు: రేవంత్ ట్వీట్

**హైదరాబాద్,అక్టోబర్19:** పిల్లల భవిష్యత్‌ను ప్రైవేట్ స్కూల్స్ గాలికి వదిలేశాయంటూ రేవంత్‌రెడ్డి ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు వసూళ్లపై ఉన్న శ్రద్ధ పిల్లల భద్రతపై లేదన్నారు. డీఏవీ పాఠశాలలో పసిబిడ్డపై అత్యాచారయత్నం క్షమించరాని నేరమన్నారు. యాజమాన్యం, బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇదిలా ఉండగా.. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ ముందు డీఏవీ స్కూల్ బాధితులు ఆందోళనకు దిగారు. మద్దతుగా వచ్చిన రాజకీయ పార్టీ నేతలను బాధితులు నిలదీస్తున్నారు. కండువాలు కట్టుకుని ధర్నాలు చేస్తే సరిపోదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంజనీరింగ్ ఫీజులు ఖరారు చేసిన ప్రభుత్వం

### ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ

**హైదరాబాద్,అక్టోబర్19(ప్రజామంటలు):** ఇంజినీరింగ్ కోర్సులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులను ఖరారు చేసింది. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏఎఫ్ఆర్సీ సిఫార్సుల మేరకు రాష్ట్రంలోని 159 కాలేజీల్లో ఫీజులు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. విద్యాశాఖ తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలోని మొత్తం 40 కాలేజీల్లో ఇంజినీరింగ్ ఫీజ్ రూ.లక్ష దాటింది. ఇక ఇంజినీరింగ్ కాలేజీల్లో కనీసం రుసుము రూ.40 వేలకు పెంచారు. కొన్ని ప్రభుత్వ కాలేజీల్లో ఆ ఫీజు రూ. లక్ష దాటింది. ఎంజీఐటీ లో రూ.1.60 లక్షలు, సీవీఆర్ లో రూ.1.50 లక్షలు, సీబీఐటీ, వాసవి కాలేజీల్లో రూ.1.40 లక్షలుగా ఫీజు ఖరారు చేశారు. ఈ ఫీజులు వచ్చే మూడేళ్లపాటు అమలులో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్ ఫీజులను కూడా విద్యా శాఖ ఖరారు చేసింది. ఎంబీఏ, ఎంసీఏ కనీస వార్షిక ఫీజును రూ.27 వేలు, ఎంటెక్ కనీస వార్షిక ఫీజును రూ.57 వేలుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. ఎంసెట్ (ఇంజనీరింగ్ )కు సంబంధించిన చివరి కౌన్సిలింగ్ షెడ్యూల్ ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఇటీవలే రిలీజ్ చేసింది. ఈ నెల 21 నుంచే ఇంజినీరింగ్ మూడో విడత కౌన్సిలింగ్ జరగనుంది. త్వరితగతిన అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసి క్లాసులు నిర్వహించేందుకు విద్యా శాఖ ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

## ఎస్ఐ పరీక్షా పత్రం లీకేజీ కెసు

### బిఎస్ఎఫ్ కమాండెంట్ అరెస్ట్

**శ్రీనగర్,అక్టోబర్19(ప్రజామంటలు):** జమ్ముకశ్మీర్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ల పరీక్ష ప్రశ్నపత్రం లీక్ కేసులో ఓ బీఎస్ఎఫ్ కమాండెంట్‌ను సీబీఐ బుధవారం అరెస్ట్ చేసింది. ఈ అరెస్ట్‌కు సంబంధించి ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి సమాచారం అందలేదు. అయితే, సీబీఐకి పట్టుబడిన బీఎస్ఎఫ్ అధికారిని జమ్ము నగర శివారులోని పాలౌరా ఫ్రాంటియర్స్ హెడ్‌క్వార్టర్స్‌లో వైద్య అధికారి డాక్టర్ కర్నైల్ సింగ్ అని తెలుస్తున్నది. విచారణలో సంతృప్తికర సమాధానాలు ఇవ్వకపోవడంతో ఆయనను సీబీఐ బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అతడి అరెస్టుకు సంబంధించిన సమాచారాన్ని సీనియర్ బీఎస్ఎఫ్ అధికారులకు తెలియజేసినట్లు సీబీఐ వర్గాలు తెలిపాయి. ఎస్ఐ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆగస్టు 3న సీబీఐ కేసు నమోదు చేసింది. అప్పటి నుంచి ఇది తొమ్మిదో అరెస్ట్. మిగతా ఎనిమిది మందిలో జమ్ముకశ్మీర్ పోలీస్ సెలక్షన్ గ్రేడ్ కానిస్టేబుల్ రామన్ శర్మతోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఇండియా రిజర్వ్ పోలీస్ సిబ్బంది, మాజీ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, ఇద్దరు అఖ్నూర్ నివాసితులు, హర్యానాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. వివిధ రాష్ట్రాలు, జమ్ముకశ్మీర్‌లో సీబీఐ విస్తృతంగా దాడులు నిర్వహించింది. అనంతరం జమ్ముకశ్మీర్ స్టేట్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ సెక్షన్ ఆఫీసర్, ఓ ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ యజమానితో పాటు 33 మందిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఎస్ఐ ఉద్యోగాల భర్తీ చేపట్టేందుకు జేకేఎస్ఎస్ఆర్ బోర్డు పరీక్షలు నిర్వహించి, మార్కులు విడుదల చేసిన తర్వాత జమ్ముకశ్మీర్ హోం శాఖ జూన్ 4 వ తేదీన 1,200 సబ్ ఇన్‌స్పెక్టర్ల మెరిట్ జాబితాను ప్రకటించింది. అయితే, అవకతవకల ఆరోపణల నేపథ్యంలో జమ్ముకశ్మీర్ ప్రభుత్వం అంతర్గత విచారణకు ఆదేశించింది. మెరిట్ జాబితాను రద్దు చేసింది. అనంతరం కేసును సీబీఐకి బదిలీ చేసింది.

## దీక్షకు దిగిన పళనిస్వామి

### అనుమతి లేదంటూ పోలీసుల అరెస్ట్

**చెన్నై,అక్టోబర్19(ప్రజామంటలు):** తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే నేత ఎడ్డప్పాడి పళనిస్వామి తన మద్దతుదారులతో కలిసి బుధవారం నిరాహార దీక్షకు దిగారు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేడియంకు తరలించారు. కాగా, అన్నాడీఎంకేలో పళనిస్వామి, పన్నీర్ సెల్వం మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. పన్నీర్ సెల్వంను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే మంగళవారం జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో పళనిస్వామి గందరగోళం సృష్టించారు. పన్నీర్ సెల్వంను పార్టీ నుంచి బహిష్కరించినందున సభలో డిప్యూటీ ప్రతిపక్ష నేత స్థానం నుంచి ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. మరోవైపు సభలో గందరగోళం నేపథ్యంలో పళనిస్వామి, ఆయన వర్గాన్ని హిందీ వ్యతిరేక తీర్మానం కోసం అనుమతించబోనని స్పీకర్ తెలిపారు. దీంతో పళనిస్వామి తన వర్గంతో కలిసి సభ నుంచి వాకౌట్ చేశారు. నిరసనగా బుధవారం చెన్నైలోని వల్లువర్ కొట్టం ప్రాంతంలో తన వర్గంతో కలిసి నిరాహార దీక్షకు దిగారు. అయితే నిరసనకు అనుమతి లేదంటూ పళనిస్వామితోపాటు ఆయన వర్గాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## మరింత పడిపోయిన రూపాయి

### 71 పైసలు తగ్గి 83 రూపాయలకు చేరిక

**ముంబై,అక్టోబర్19(ప్రజామంటలు):** డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ మరోసారి రికార్డు స్థాయిలో పతనమైంది. బుధవారంకరెన్సీ ట్రేడింగ్ లో రూపాయి విలువ 71 పైసలు తగ్గి 83 రూపాయల రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయింది. ఈ ప్రభావంతో అప్పటిదాకా లాభాల బాటలో నడిచిన భారత స్టాక్ మార్కెట్లు.. ఉదయం 11.20 గంటల తర్వాత నష్టాల బాట పట్టాయి. ఉదయం 10.39 గంటల సమయానికి 59,377 పాయింట్ల వద్ద ఉన్న సెన్సెక్స్.. ట్రేడింగ్ సెషన్ ముగిసే సమయానికి దాదాపు 270 పాయింట్లు కోల్పోయి 59,107 పాయింట్లకు చేరింది. ఉదయం ట్రేడింగ్ సెషన్ లో ఒకానొక దశలో 17,601 పాయింట్ల గరిష్ఠ స్థాయికి చేరిన నిఫ్టీ.. క్రమంగా తగ్గుతూ వచ్చి మధ్యాహ్నం 3 గంటల సమయానికి దాదాపు 105 పాయింట్లను కోల్పోయి 17,496కి పడిపోయింది. చివర్లో కొంత కోలుకొని 17,512 పాయింట్ల వద్ద ముగిసింది.

## మంత్రి మల్లారెడ్డి వాహనం తనిఖీ

### ఎన్నికల ప్రచారానికి వెళుతుండగా ఘటన

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్19(ప్రజామంటలు):** చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద మంత్రి మల్లారెడ్డి వాహనాన్ని కేంద్ర పారామిలటరీ బలగాలు తనిఖీ చేశారు. ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా మంత్రి గుండ్లబావిలో ప్రచారం నిర్వహించి ఆరెగూడెం వెళ్తుండగా కేంద్ర బలగాలు తనిఖీ చేశారు. ఆ సమయంలో ఆయన వెంట మాజీ మంత్రి ఉమా మాధవరెడ్డి కూడా ఉన్నారు. వాహనాలు తనిఖీ చేయడం పై మల్లారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. వాహనాల తనిఖీల వల్ల మల్లారెడ్డి ప్రచారానికి కాస్త ఆలస్యం అయ్యింది. మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే.. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామని ఆయన సూచించారు.

## కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

### ప్రచారంలో బిజెపిపై మంత్రి కొప్పుల విమర్శలు

**చండూరు,అక్టోబర్19(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవు తుందని మంత్రి ఈశ్వర్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చండూరు మండలం శిర్దేపల్లి, తాస్కానిగూడెంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దుర్మార్గమైన పాలనను అందిస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికే డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలుపెంచిందని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎత్తి వేసేందుకు కుట్రలు చేస్తుందని బీజేపీపై మండి పడ్డారు. పల్లె ప్రగతి, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు వంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. రాజగోపాల్‌రెడ్డి గడిచిన నాలుగేండ్లుగా నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం వల్ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు నిలిచిపోయాయని ఆరోపించారు. అనంతరం మహిళలు, వృద్ధులు, యువతతో మంత్రి స్వయంగా మాట్లాడి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామర యాదయ్య, కార్మిక విభాగం అధ్యక్షుడు గుర్రం వెంకట రెడ్డి, అయ్యోరి రాజేశ్, ఉరుమట్ల బుచ్చయ్య, మహేశ్, జగన్, దాసరి కోటి, బొల్లం స్వామి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.



## నైజీరియాలో వరదల బీభత్సం

### వరదల కారణంగా 600 మందికి పైగా మృత్యువాత

**న్యూఢిల్లీ,అక్టోబర్19:** ఆఫ్రికా దేశం నైజీరియాలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలతో ఆ దేశం జలమయమైంది. వరదల కారణంగా ఇప్పటివరకు 600 మందికి పైగా చనిపోయారు. ఇండ్లు కొట్టుకు పోవడం, నీట మునగడంతో దాదాపు 13 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు. దశాబ్ద కాలంలో ఇలాంటి వరదలు ఎన్నడూ రాలేదని అక్కడి అధికారులు చెబుతున్నారు. అధికారులు ముందే అలెర్ట్ చేసినా.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు ఇష్టపడలేదని.. అందుకే భారీ ప్రాణనష్టం జరిగిందని నైజీరియా అధికారులు తెలిపారు. ఈ భారీ విపత్తులో దాదాపు 2 లక్షల ఇండ్లు కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ఆహార ఉత్పత్తి పై వరదల ప్రభావం దేశానికి నిజమైన ముప్పుగా మారనుంది. తీవ్ర ఆహార సంక్షోభానికి ఇది దారి తీయనుంది. నైజీరియాలోని కేర్ ఇంటర్నేషనల్ నేతృత్వంలో వరద బాధితులకు సహాయం అందిస్తున్నారు. కేర్ ప్రభావిత కమ్యూనిటీలలో పరిశుభ్రత పై అధికారులు దృష్టి సారించారు. నీటి ద్వారా కలరా వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని.. అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మరికొన్ని రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియను ముమ్మరం చేశారు.

## కాంట్రాక్టుల కోసమే మునుగోడుకు ఉపఎన్నిక

- ఏనాడూ ప్రజలు సమస్యలు పట్టించుకోలే
- ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమావేశంలో మంత్రి గంగుల

**నల్లగొండ,అక్టోబర్19:** నాలుగేండ్లుగా మునుగోడులో అభివృద్ధి కుంటుపడిందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఒక్కసారి కూడా రాజగోపాల్ రెడ్డి గ్రామాలకు వెళ్లలేదని విమర్శించారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి సొంత రాజకీయాలు చేస్తూ రూ.18 వేల కోట్ల కాంట్రాక్టు కోసం పదవికి రాజీనామా చేశాడన్నారు. ప్రజలపై ఆర్థిక భారం మేపే ఉపఎన్నిక ఎందుకోసం వచ్చిందో మునుగోడు ప్రజానీకం ఆలోచించాలని కోరారు.స్వార్థ రాజకీయాలు, కాంట్రాక్టుల కోసమే బీజేపీలో చేరాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. మునుగోడు నియోజక వర్గంలోని సంస్థాన్ నారాయణపురంలో నిర్వహించిన ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి స్వార్థంతో మును గోడుకు ఉపఎన్నిక వచ్చిందన్నారు. ప్రజలు ఓటేసి గెలిపించేది వారి సమస్యల పరిష్కారం కోసమేనని, సొంత పనుల చక్కదిద్దుకోవడానికి కాదని విమర్శించారు. మునుగోడు ప్రజల కోసం కాకుండా, తన సొంత కాంట్రాక్టుల కోసం పనిచేస్తానని తానే చెప్పుకుంటున్నాడని, అలాంటి వ్యక్తికి ఎందుకు ఓటెయ్యాలన్నారు. రాజగోపాల్ రెడ్డి ఏ సమస్య పరిష్కారం కోసం రాజీనామా చేశాడని ప్రశ్నించారు. శివన్నగూడెం చెరువుకోసమా, మేళ్ల చెరువు కోసమా లేదా ముదిరాజ్ సొసైటీ కోసమా అని నిలదీశారు. ఐదేండ్లు పోరాడుతాడని మునుగోడు ప్రజలు ఓటేసి గెలిపించారని, వారి సమస్యలపై అసెంబ్లీలో ఒక్క ప్రశ్న కూడా అడగలేదని, ఒక్క మంత్రిని కలిసింది లేదన్నారు. గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏనాడు గ్రామాలకు రాని వ్యక్తి మళ్లీ నేడు ఓటేస్తే కనిపిస్తాడా అని, అలాంటి వ్యక్తి మనకు అవసరమా అని ప్రశ్నించారు. మునుగోడును పీడిస్తున్న ఫ్లోరోసిస్‌ను



సీఎం కేసీఆర్.. మిషన్ భగీరథతో దూరం చేశారని చెప్పారు. టీఆర్ఎస్ పాలనలో కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచితకరెంటు, గొర్రెల పంపిణీ, ముదిరాజులకు, గంగపుత్రులకు చేపపిల్లల పంపిణీ, పోడుభూములకు హక్కు, గిరిజన రిజర్వేషన్లు, ఉచిత బియ్యం, మద్దతు ధరతో పంటల సేకరణ ఇలా అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే తెలంగాణ అగ్ర స్థానంలో ఉందన్నారు. ఇంత చేస్తున్న ముఖ్యమంత్రికి అండగా నిలవాలన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## మునుగోడులో జోరు పెంచిన టిఆర్ఎస్

### మునుగోడులో బీజేపీ మునుగుడు ఖాయం

### ప్రచారంలో మంత్రుల ఎద్దేవా

**నల్గొండ,అక్టోబర్19:** మునుగోడు నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికలప్రచారంలో టీఆర్ఎస్ పార్టీ దూసుకెళ్తుంది. పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు చేరుకులేనంతగా గ్రామ, గ్రామాన, ఇంటింటా టీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మునుగుడు ఖాయమని మంత్రులు, ఎమ్మెల్యేలు, టీఆర్ఎస్ నాయకులు ధీమాను వ్యక్తం చేశారు.
మునుగోడులో ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని శిర్దపల్లి గ్రామంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, టీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సమస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంత్రి గంగుల కమలాకర్ ముదిరాజ్ సంఘ సభ్యులతో సమావేశమై మాట్లాడారు.చౌటుప్పల్‌లోని పలు గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ధోనిపాముల గ్రామంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. నాంపల్లి మండలం గునగవల్లి గ్రామంలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఇన్‌చార్జి, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. అభ్యర్థి కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజక వర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో తొమ్మిది పదవ వార్డులలో వరంగల్ మేయర్ గుండు సుధారాణితో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. వారి వెంట స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డి మునగడం ఖాయమని స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డి తన స్వలాభం కోసం నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడని విమర్శిం చారు. టీఆర్ఎస్ తోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమని చెప్పారు. నారాయణపురం మండల కేంద్రంలో ఇన్‌చార్జి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 16, 20వ వార్డులలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, వార్డు ఇన్‌చార్జి మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు, హైదరాబాదుకు చెందిన కార్పొరేటర్లు ప్రచారం నిర్వహించారు.

## ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకుని నాటకాలు

- తెలంగాణలో మతఘర్షణలకు బిజెపి కుట్రలు
- మునుగోడులో గెలిచేది టిఆర్ఎస్ మాత్రమే
- కెసిఆర్ తరవాత సిఎం అయ్యేది కెటిఆరే
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీనివాసగౌడ్



**హైదరాబాద్,అక్టోబర్19:** ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని బీజేపీ నాటకాలు ఆడుతోందని, తెలంగాణను ఆగం చేసేందుకు కుట్రలు చేస్తోందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణలో మత కల్లోలాలు రేపే కుట్రకు బీజేపీ తెర లేపుతోందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మత ఘర్షణలు రేపి ఓట్లు దండుకోవడం తప్ప బీజేపీకి ఏమీ చేతకాదన్నారు. కేంద్రంలో చేసింది చెప్పుకోవడం చేతకాకనే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల మీద విమర్శలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. కేసీఆర్.. నల్లగొండ నుంచి ఎ÷–లోరోసిస్‌ను తరిమికొట్టారు.. సొరియాసిస్ లాంటి బీజేపీని కూడా సాగనంపుతారని అన్నారు. ధర్మం టీఆర్ఎస్ వైపు ఉంటే అధర్మం బీజేపీ వైపు ఉంది. మునుగోడులో ధర్మమే గెలుస్తుంది అని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.
బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ మునుగోడు ఎన్నికను చూపి తెలంగాణను బీజేపీ ఏం చేయ దలుచుకుందని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ఎల్పీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కారును పోలిన గుర్తులు వద్దన్నా కేటాయించారని.. బీజేపీ నేతలు దుబ్బాక, హుజురాబాద్‌కు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని నిలదీశారు. దుబ్బాక, హుజురాబాద్‌లో చెప్పిన రొటీన్ డైలాగ్స్‌నే మునుగొడులో చెప్తున్నారని విమర్శించారు. ఎన్నికలు రాగానే బీజేపీకి గుర్తుకువచ్చేది హిందుత్వమని, టీఆరెస్ ధర్మం ముందు బీజేపీ అధర్మం గెలువదన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఉపఎన్నిక ఎందుకు తెచ్చారో ప్రజలు ఆలోచన చేయాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి జోడో యాత్ర ముఖ్యమా? మునుగోడు ఉప ఎన్నిక ముఖ్యమా? అని ప్రశ్నించారు. నాయకులు జోడో యాత్రలో ఉంటే...క్యాడర్ అమ్ముడుపోయే పరిస్థితి వచ్చిందని.. ఆ పార్టీ నేతలు ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. కేసీఆర్ తర్వాత కేటీఆరే సీఎం అవుతారని అన్నారు. కేంద్రంలో కేసీఆర్ ఆయన అనుకున్న స్థానంలోకి వెళితే ఇక్కడ సీఎం అయ్యేది కేటీఆరే అన్నారు. అందుకే మునుగోడులో ఆ మాట చెప్పానన్నారు. గతంలో చిరంజీవి ఇక్కడ పోటీ చేశారని.. ఇప్పుడు పవన్ కళ్యాణ్ పార్టీ కూడా పోటీ చేయొచ్చునని.. టీఆర్ఎస్‌కు లాభమా? నష్టమా? అన్నది ఎన్నికల్లో తేలుతుందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యానించారు. కారును పోలిన గుర్తులతో ఓట్లు చీల్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. బీజేపీకి ఎన్నిక సంఘం కూడా సహకరిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ నేతలు మాట్లాడుతున్న తీరు సరిగా లేదని మంత్రి అన్నారు. మునుగోడు ప్రజలు బీజేపీని ఛీ కొడుతున్నా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదని విమర్శించారు. ‘బీజేపీ నేతలు ప్రజలకు మాయమాటలు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్, కేంద్రం తమ చేతుల్లో ఉందని కుట్రలు చేస్తున్నారు. కారును పోలిన గుర్తులు వద్దంటున్నా కేటాయించేలా చేసి బీజేపీ తొలి కుట్రకు తెరలేపింది. ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలిచే ప్రసక్తే లేదు. ఉప ఎన్నిక ఎందుకు తెచ్చారనేదానిపై బీజేపీ నేతలు సరైన కారణం చెప్పలేకపోతున్నారు. ఇన్నేళ్ల బీజేపీ పాలనలో మంచి నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదు. దుబ్బాక, హుజూరాబాద్‌లో గెలిచినా కూడా హామీలు నిలుపుకోలేని బీజేపీ ఇప్పుడు మునుగోడులో అవే హామీలు ఇస్తోందని అంటూ విమర్శలు గుప్పించారు.మోడీ అనగానే ప్రజలకు గుర్తొచ్చేది గ్యాస్ సిలిండర్. పెరిగిన ధరలను గుర్తుంచుకొని బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. వందల కోట్ల రూపాయల విలువైన స్థలాలు బీసీలకు కేటాయించిన మహానీయుడు కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు తమ పాలితా-్రష్టాల్లో ఉన్నాయని బీజేపీ నేతలు చెప్పగలరా..? అభివృద్ధి పేరు చెప్పి ఓట్లు అడిగే దమ్ము బీజేపీకి లేదా..?‘ అనిమంత్రి ప్రశ్నించారు.

## శంషాబాద్ మండల పరిధిలో భారీ వర్షం

### పలు గ్రామాలకు రాకపోకలపై తీవ్ర ప్రభావం


**రంగారెడ్డి,అక్టోబర్19:** శంషాబాద్ మండల పరిధిలో బుధవారం భారీ వర్షం కురిసింది. భారీగా వరద నీరు రోడ్లపైకి వచ్చి చేరింది. పెద్ద గొల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు, సర్వీస్ రోడ్ లలో నీరు ప్రవేశించడంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రహదారి పూర్తిగా మూసివేయడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద గోల్కొండ నుంచి గొల్లపల్లి, చిన్న గోల్కొండ, శంషాబాద్, మహేశ్వరం ప్రాంతాలకు వెళ్లే రహదారులను అధికారులు మూసివేశారు. టోల్ బూత్ లలోకి నీరు చేరడంతో పెద్ద గోల్కొండ నుండి శంషాబాద్, శంషాబాద్ నుండి తుక్కుగూడ వెళ్లే టోల్ బూత్ లను ఔటర్ రింగ్ రోడ్డు అధికారులు మూసివేశారు.

బైరామల్ చెరువు శిఖం పొలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని స్థానికులు వెల్లడించారు. ాట్లు చేయడంతో ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 15 వద్ద వరద నీరు వచ్చి చేరిందన్నారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమీపంలో ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం నిలిచిపోయిందన్నారు. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే వరద నీరు స్టోరేజ్ అయ్యిందన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రోవైపు...ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ సహా పలు జిల్లాలో వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ లో కురుస్తున్న వర్షానికి రోడ్లపైకి వర్షపు నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## గ్రహణం రోజు శ్రీవారి ఆలయం మూసివేత

### 24,25, 8న బ్రేక్ దర్శనాల రద్దు - తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**తిరుమల,అక్టోబర్19:** తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 24న దీపావళి ఆస్థానం, అక్టోబరు 25న సూర్యగ్రహణం, నవంబరు 8న చంద్రగ్రహణం కారణంగా ఈ మూడు రోజుల్లో బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 24న దీపావళి



ఆస్థానం కారణంగా బ్రేక్ దర్శనం రద్దు చేసినందున అక్టోబర్ 23న సిఫార్సు లేఖలు స్వీకరించబడవని టీటీడీ అధికారులు వెల్లడించారు. అక్టోబరు 25న సూర్యగ్రహణం కారణంగా ఉదయం 8 నుంచి రాత్రి 7.30 గంటల వరకు దాదాపు 12 గంటలు శ్రీవారి ఆలయ తలుపులు మూసి వేయబడుతాయని, ఈ కారణంగా బ్రేక్ దర్శనం రద్దు చేసినట్లు వెల్లడించారు. 24న సిఫార్సు లేఖలు స్వీకరించబడవని స్పష్టం చేశారు. నవంబరు 8న చంద్రగ్రహణం కారణంగా ఉదయం 8.30 నుంచి రాత్రి దాదాపు 7.30 గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతామని, బ్రేక్ దర్శనం రద్దు చేసినందున నవంబరు 7న సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని తెలిపారు. అక్టోబరు 25న సూర్యగ్రహణం, నవంబరు 8న చంద్రగ్రహణం రోజుల్లో శ్రీవాణి, రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను కూడా రద్దు చేసినట్లు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీ కి సహకరించాలని కోరారు. మరోవైపుతిరుమలలో భక్తుల రద్దీ పెరుగుతుంది. స్వామి వారి దర్శనానికి 20 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారని వీరికి దర్శనం 8 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 73,420 మంది భక్తులు దర్శించుకోగా 27,621 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.28 కోట్లు వచ్చిందని తెలిపారు. సూర్యగ్రహణం కారణంగా అక్టోబరు 25న ఉదయం 8 నుంచి రాత్రి 7 వరకు తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతామని వివరించారు. అనంతరం ఆలయ తలుపులు తెరిచి, శుద్ధి, పుణ్యాహవచనం, కైంకర్యాలు చేపడతారని తెలిపారు. నవంబరు 8న మధ్యాహ్నం 2.39 గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం కారణంగా ఉదయం 8 నుంచి రాత్రి 7 గంటలకు అమ్మవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతారని పేర్కొన్నారు. ఈ రెండు గ్రహణాల కారణంగా సర్వదర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం, బ్రేక్ దర్శనాలతోపాటు అన్ని ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసిందన్నారు.

## గొల్లపల్లి కళాశాల ఎన్.ఎస్.ఎస్.
# విద్యార్థుల శ్రమదానం

**గొల్లపల్లి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవాపతక విద్యార్థులు బుధవారం శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల పరిసర ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య జాతీయ సేవా పథకం యూనిట్ ఇచ్చిన



పిలుపు మేరకు క్లీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామం నుండి కళాశాలకు వచ్చే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా దట్టమైన పిచ్చి మొక్కలు వ్యాపించి ఉండడంతో ఈ మార్గము గుండా వెళ్లే ప్రయాణికులకు అనేక సందర్భాలలో ప్రమాదాలు జరిగాయి. దీనిని గమనించిన కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మార్గం గుండా గొల్లపల్లి నుండి మల్లన్నపేట, రాపల్లి, శంకర్ రావు పేట, ఇస్రాజుపల్లి తదితర గ్రామాల ప్రజలు అనునిత్యం ప్రయాణిస్తుంటారు. ఇకనుండి ఈ గ్రామాల ప్రజలు స్వేచ్ఛగా ఈ మార్గం గుండా ప్రయాణించే వీలు ఏర్పడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ రేమిడి మల్లారెడ్డి, కళాశాల లెక్చరర్లు తిరుపతి, వెంకట కృష్ణారెడ్డి, తిరుపతి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, రాజకుమార్, రాంప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల
# క్లీన్ ఇండియా క్యాంపైన్

**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజా మంటలు):** స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ




పిలుపుమేరకు 'క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 'లో భాగంగా లింగంపేట-జగిత్యాల్ రైల్వే స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్ మాట్లాడుతూ.... విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించినారు. ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జే. రాకేష్, ఎండి అప్సర్ 100 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## పలుమార్లు ప్రశ్నించినా
# ఆగని తవ్వకాలు

**సైదాపూర్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం వే-సైదాపూర్ మండల్ అమ్మనగుర్తి, బొమ్మకల్ వెళ్లే రహదారిలో ఒకవైపు, మన రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో ఇరువైపులా నాటిన చెట్లను గుత్తేదారులు, ఏదో అభివృద్ధి కోసమని పల్లెల్లో ప్రతి గ్రామ పంచాయతీల నుండి ఇంటింటికి ఇంటర్నెట్ సేవలను అందించాలని, ఒక లక్ష్యాన్ని పెట్టుకొని, ఇంటింటికి నెట్టు! ఫోను పట్టు ఇంటింటికి నెట్టు! ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్లని అదేపనిగా తవ్వకాలను కొనసాగిస్తూ మార్గమధ్యలో రైతుల వ్యవసాయ పైపులైను, వృక్ష సంపదను, కొల్లకొడుతూ



ఇలాంటి తవ్వకాలను అదేపనిగా చేస్తున్నారు. ఇలా కనిపించిన చెట్టును, పుట్టను తవ్వుకుంటూ పోతే రహదారులలో గుంతలు ఏర్పడి, కురిసే వర్షాలకు గుంతలు ఏర్పడక వాహనదారులకు టక్కర్లు అయ్యే ప్రమాదం ఉంది. ప్రతి ఇంటికి నెట్టేమో? కానీ ప్రతి ఇంట్లో కాళ్లు చేతులు విరగ్గొట్టుకొని, తన కాళ్ల మీద తను నిలబడలేక చేతిలో కర్ర పట్టుకునేలా చేస్తారేమో? అన్న అభిప్రాయంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.

# అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ

### మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి

**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆకస్మికముగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. పట్టణ కేంద్రంలోని మోతె చెరువు వద్ద ఓపెన్ జిమ్ మరియు సీసీ రోడ్



పనులను చైర్ పర్సన్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ%ౌా%. మోతె చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద రూ.12.00 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ పనులు చెరువుల అభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయలతో కండ్లపెల్లి చింతకుంట మోతె చెరువుల కోసం ప్రభుత్వం నిధులు సమాకూర్చినట్టు తెలిపారు. మోతె చింతకుంట ఎస్.కె.ఎన్.ఆర్. వద్ద ఓపెన్ జిమ్ లతో పాటు స్టేడియంలో మహిళాల కోసం మహిళా జిమ్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జంబి గద్దె వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరలోనే పనులు పూర్తి చెయ్యాలని అధికారులని మరియు కాంట్రాక్టర్లను అదేశించారు. వీరితో పాటు కౌన్సిలర్ క్యాదాసు నవీన్, మునిసిపల్ డిఈఈ రాజేశ్వర్, ఎఈ అనిల్, వర్క్ ఇన్స్ పెక్టర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అనాథలకు చేయూత నివ్వడం మానవతకు ప్రతీక

● **లయన్స్ గవర్నర్ కన్న పరశురాములు**

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** నాకు నావారు లేరనే నైరాశ్యానికి గురయ్యే అనాథ పిల్లలకు తమకు తోచిన విధంగా చేయూత నివ్వడం మానవతకు ప్రతీక అని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశు రాములు అన్నారు. బుధవారం పగలు జనగామ శివారు పసరమడ్ల చంపక్ హిల్స్ ప్రాంతంలో మాతృదర్షన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అతిథి ఆర్ఫానేజ్ హోమ్" లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లయన్స్ క్లబ్ హన్మకొండ ఆత్మీయ సభ్యుడు మార్గం ప్రభాకర్ తన దివంగత శ్రీమతి ప్రేమలత జ్ఞాపకార్థం 40 వేల రూపాయల విలువగల 15 ఐరాన్ మంచాలు, నోటు బుక్స్, ఇతర సామగ్రి అర్ఫానేజ్ హోమ్ కు వితరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ.... సమాజంలో ఆర్థికంగా స్థితిమంతులైనవారు అనాథలకు అండగా నిలవాలని అలాంటి కార్యానికి శ్రీకారం చుట్టిన ప్రభాకర్ సేవానిరతిని అభినందించారు. హోమ్ వాతావరణం గమనించిన ప్రభాకర్ మాట్లాడుతూ ఈ హోమ్ లో ఉన్నత క్లాస్ 4వ తరగతి లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం అయిదువేల రూపాయల నగదు బహుమతి ఇస్తానని ప్రకటించారు. ఈరోజు పగలు భోజనం కూడా ప్రభాకర్ కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ పక్షాన అన్న ప్రసాద వితరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు, జిల్లా నాయకులు డయాబెటిక్ అండ్ మార్కెటింగ్ జిల్లా కోఆర్డినేటర్ డా. చంద్రశేఖర్ ఆర్యా,




సీహెచ్. శ్యామ్యేల్, బి. నాగేంద్ర బాబు, సిహీచ్ రఘునాథరెడ్డి, నాగమణి, చంద్రగిరి ప్రసాద్, మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, అరోబిందో సొసైటీ పి.ఆర్.ఓ. హోమ్ నిర్వాహకులు ఎన్. చంద్రశేఖర్, ఎన్. శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శాసన సభ్యుల సహకారంతో మండల సమగ్రాభివృద్ధి

● **జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్**

**చిగురుమామిడి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం గతములో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత ఎమ్మెల్యే సతీష్ కుమార్ హయాములో సమగ్రాభివృద్ధి చెందిందని జడ్పీటీసీ గీకురు రవీందర్ రాష్ట్ర ఆవరణ అనంతరం ప్రభుత్వం నిధుల లేమితో ఉన్న గ్రామ పంచాయితీలకు పల్లె ప్రగతి పేరున రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు అదనంగా ఇస్తున్నారని, ఈ నిధులతో వీధి వీధిన సిసి రోడ్లు, పారిశ్యుద్ధపు పనులు, హరిత హారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాబోయే సంవత్సర కాలములో మిగతా బీటీ రోడ్లు పూర్తవుతాయన్నారు.



అన్నారు. మండల కేంద్రములో పత్రికా సమావేశములో మాట్లాడుతూ గతములో గ్రామీణ లింక్ రోడ్లన్నీ మట్టి రోడ్లతో ఉండేవని ప్రస్తుతం 80 శాతం రోడ్లు బీటీ రోడ్లు పూర్తయ్యాయని అన్నారు. అంతేగాక సుందరగిరి నవాబ్ పేట మీదుగా కోహెడకు, ముల్కనూర్ ఇందుర్తి మీదుగా కోహెడకు డబుల్ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇందుర్తి కొండాపూర్ మీదుగా ఆరెపల్లి వరుకు బీటీ రోడ్డు మంజూరైందన్నారు. మండలములోని వివిధ అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ నుండి ఇప్పటి వరకు దాదాపు 75 లక్షల నిధులు మంజూరు చేయించడమైంది. తెలంగాణ అభివృద్ధికి సహకరించిన గౌరవ శాసన సభ్యులు వొడితెల సతీష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పత్రికా సమావేశములో జడ్పీటీసీతో పాటు సింగిల్ విండో ఛైర్మెన్ జంగ రమణా రెడ్డి, సీనియర్ నాయకులు పణ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి రైతు బంధు కోఆర్డినేటర్ సాంబారి కొమురయ్య, మాజీ పార్టీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, వైస్ ఛైర్మెన్ కరివేద మహేందర్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, ఉపసర్పంచుల అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ విష్ణుమా చారి, ఆకుల మొగిలి, పోటు మల్లారెడ్డి, బుర్ర పర్శ రాములు, గుణుకుల రాజిరెడ్డి, జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల పనితీరు భేష్

● **డీజిపి ఎం. మహేందర్ రెడ్డి**

**కొత్తగూడెం అక్టోబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ-ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పూసగుప్పలో పర్యటించిన డిజిపి తెలంగాణ తెలుసుకున్నారు. వీలైనంత త్వరలోనే వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కదలికలను ఎప్పటికప్పుడు కనిపెడుతూ వారి కార్యకలాపాలను నిరోధిస్తున్న జిల్లా పోలీసుల పనితీరు



రాష్ట్ర డిజిపి ఎం.మహేందర్ రెడ్డి చర్ల మండలంలోని పూసుగుప్పలో నూతనంగా నిర్మితమవుతున్న సీఆర్పీఎఫ్ క్యాంప్ ను సందర్శించారు. ముందుగా హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి పూసుగుప్పకు చేరుకున్న డీజీపీకి జిల్లా ఎస్పీ డా. వినీత్. జి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. డీజీపీ తో పాటు అడిషనల్ డీజీ (గ్రేహౌండ్స్) కె. శ్రీనివాసరెడ్డి ఐపిఎస్, నార్త్ జోన్ అడిషనల్ డీజీ వై. నాగిరెడ్డి ఐపిఎస్, ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావులు కూడా ఉన్నారు. మావోయిస్టుల కార్యకలాపాలను నియంత్రించేందుకు తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతమైన పూసుగుప్పలో భద్రతా బలగాల కోసం క్యాంపు నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న వసతి సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం అక్కడ నిత్యం విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి ప్రశంసనీయం అన్నారు. అనంతరం పూసుగుప్ప నుండి హెలికాప్టర్ ద్వారా ములుగు జిల్లా వెంకటాపురం చేరుకుని అక్కడ పోలీస్ స్టేషన్లో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మహబూబాద్ జిల్లాల ఎస్పీలతో పాటు ఇతర పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ ఐపిఎస్, మహబూబ్బాద్ ఎస్పీ శరత్ ఐపీఎస్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్,జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ జె. సురేందర్ రెడ్డి, ములుగు ఓఎస్డీ గౌస్ అలాం ఐపిఎస్, కొత్తగూడెం ఓఎస్డీ టి. సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్, ఏటూరునాగారం ఏఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్, ములుగు ఏఎస్పీ సుధీర్ ఐపిఎస్, ఏఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డా. మాచర్ల బిక్షపతికి సన్మానం చేసిన ముదిరాజ్ మహాసభ

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లాడుతూ.... గత 25 సంవత్సరాలుగా ఆర్మీ లో వైద్య సేవలు అందించినందుకు గాను జనగామ పట్టణంలో ప్రముఖ ఆసుపత్రి ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు ముదిరాజ్ బంధువులకు వైద్య సేవలు అందిస్తున్న మాచర్ల బిక్షపతి ముదిరాజ్ ని సన్మానించడం సంతోషంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లెఫ్ట్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ చెరువులో వల వేస్తూ ఐక్యతను చాటారు. వారు మాట్లాడుతూ జాతికోసం సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని, ముదిరాజ్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి నా సేవలను ఎల్లప్పుడూ అందేలా చూసుకుంటానని, ముదిరాజుల తమ వంతు బాధ్యతగా రానున్న రోజులలో జాతి ఐక్యమత్యం, రాజకీయ ఎదుగుదలకు ఏకగ్రీవంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కొడవటూర్ ఎంపీటీసీ నీలా శైలజ రమేష్, ఎద్దు



అంజయ్య, బాబు అంజయ్య, కొమురయ్య, పిల్లి లక్ష్మయ్య, సిద్ధులు రాకేష్, పారిపెల్లి చంద్రయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

# నేటి మాట

అన్యాయంగా కేసులు పెట్టి, అక్రమ అరెస్టులతో, మీ అధికార దాహన్ని తీర్చుకుంటున్నారు..
అవినీతి నాయకుల మోచేతి నీళ్లు తాగేందుకు అలవాటు పడ్డారు..
నాయవ్యవస్థలను నిర్వీర్యం చేసి, ప్రజాస్వామ్యన్ని తప్పుడుతోవా పట్టిస్తున్నారు..
సామాన్యులపక్షాన నిలిచే రక్షణ వ్యవస్థలు..
ఇయ్యాల కబ్జాకోరుల కాళ్ళముందు సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నాయి..
లంచ గొండితనానికి అలవాటు పడి,పాపం అమాయక ప్రజలను హింసిస్తున్నారు..
లేనిపోని సెక్షండ్ల కింద కేసులు పెట్టి,ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు..
ఇసుక మాఫియాకు వత్తసు పలుకుతూ,అవినీతి నాయకులకు కొమ్ముకాస్తూ,
రౌడీషీటర్ల కాళ్ళు నొక్కుతున్నారు..
సెటిల్ మెంట్ల వ్యవహారంలో, జోక్యం చేసుకోని ప్రశ్నించే వాళ్లపై అక్రమా కేసులు పెడుతున్నారు..
అధికారపార్టీ నాయకుల ముందు,పేరు ప్రతిష్టల కోసం, ప్రమోషండ్ల కోసం
కాకి యూనిఫామ్ పరువు తీస్తున్నారు. పోలిసులే, రౌడీలా వేషం కట్టి, రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగిస్తున్నారు
శాంతి భద్రతలు కాపాడావాలిన, బాధ్యత మరిచి
నాయకుల ఇండ్ల ముందు, పడిగాపులు కాస్తున్నారు.
కొద్దిమంది మినహా, చాలా మంది పోలీసోల్లు మంత్రులు ఎమ్మెల్యేల చెప్పు చేతల్లో విధులు నిర్వహిస్తున్నారు. రక్షణ వ్యవస్థపై ప్రజలు పూర్తి నమ్మకాన్ని కోల్పోతున్నారు. ఇప్పటికైనా, దారి తప్పుతున్నా ధర్మాన్ని, న్యాయన్ని పరిరక్షించ వలిసిన బాధ్యత మొహమ్మద్ అఖిల్ పాషా, తీన్మార్ మల్లన్న టీం, కరీంనగర్ జిల్లా కన్వీనర్.

# సాధన ఫౌండేషన్ వారిచే మిషన్ల పంపిణీ

### పాల్గొన్న చైర్ పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్

**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** పట్టణంలో సాధన ఫౌండేషన్ సామాజిక సేవ సంస్థ (ఎన్జిఓ) ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కొరకు కుట్టు మిసిన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి




మాట్లాడుతూ.... సాధన ఫౌండేషన్ వారు చాలా మంచి కార్యక్రమం నిర్వహించినారు. మహిళలకు ఉచితంగా కుట్టు మిసిన్ ట్రెనింగ్ ఇస్తూ 50% రాయితితో తో కుట్టు మిషన్లు ఇవ్వడం గొప్ప కార్యక్రమం అని తెలిపినారు .అలాగే జగిత్యాల పట్టణంలో కూడా ఉచిత శిక్షణ ఏర్పాట్లు చెయ్యాలని సాధన ఫౌండేషన్ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చెర్మెన్ హరి చరణ్ రావు. కౌన్సిలర్స్ బలె లత, మేక పద్మావతి, స్టేట్ కో ఆర్డినేటర్ చిట్యాల నవకాంత్, నాయకులు మేక పవన్, గంగాధర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 8 సంవత్సరాల బాబుకి ప్రాణదానం చేసిన
# జగిత్యాల జిల్లా జైలర్ మొగిలేష్

**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** మొదటిసారిగా ఆదర్శవంతంగా ఓ-పాజిటివ్ ప్లేట్ లెట్స్ దానం. మాత శిశు హాస్పిటల్ లో సుబాన్ అనే 8 సంవత్సరాల పేషెంట్ కి ఓ పాజిటివ్ ప్లేట్ లెట్స్ అత్యవసరం అని డాక్టర్లు



సూచించారు. ఈ విషయం తెల్సిన వెంటనే భారతి బ్లడ్ బ్యాంక్ టెక్నిషియన్ మహ్మద్ మాన్సూర్ ఆలీ బాయ్ శాశ్వత రక్తదాత మహ్మద్ బాబుజాన్ బాయ్ దృష్టికి తీసుకురాగా జగిత్యాల జిల్లా జైలర్ ఇప్పటికి చాలా సార్లు అత్యవసర సమయంలో రక్తదానం చేసిన జగిత్యాల జిల్లా జైలర్ మొగిలేష్ ని ఓ- పాజిటివ్ ప్లేట్ లెట్స్ డోనేషన్ చేయమని అడగ్గానే స్వచ్ఛంధముగా ముందుకు వచ్చి టెస్ట్ చేసుకొని మొదటి సారిగా ప్లేట్ లెట్స్ దానం చేసి ప్రాణ దాతగా నిలిచారు. ఒక నిండు ప్రాణం ను కాపాడిన మొగిలేష్ ను తన మిత్ర బృందంతో పాటు సామాజిక సేవకులు మహ్మద్ బాబుజాన్ బాయ్, అబ్దుల్ రషీద్, అమీర్ బాయ్, మన్సూర్ బాయ్, చింత సుధీర్, ముస్తాక్ అహ్మద్, మున్ను ఉదయ్ నేత అభినందించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం
# మండల కమిటీ ఎన్నిక

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** వ్యవసాయ కార్మిక సంఘం రఘునాథపల్లి మహాసభల సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి



వెంకటరాజం సమక్షంలో మండల కమిటీ ప్రకటించారు. రఘునాథపల్లి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా వెల్ది గ్రామానికి చెందిన రామ్ నగేశ్ ను మండల కార్యదర్శిగా గంగాపురం మహేందర్ శ్రీమన్నారాయణ పురం గ్రామం నుండి తీసుకున్నారు. సహాయ కార్యదర్శిగా గడ్డం ఆనంద్ కమిటీ సభ్యులుగా నరేందర్, కనకరాజు, నర్సింహులు క్రిష్ణమూర్తి, కదారి ఐలయ్య, నాలికపల్లి దావీద్, రాధిక మల్లేశం, కదారి కోమలత ను ఎన్నుకున్నారు.

# భవన కార్మికుని మృతి

## పరామర్శించిన కార్మిక సంఘ నేతలు

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బి.ఎన్.ఆర్.కె.ఎస్) స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన భవన కార్మికుడు మేస్త్రి షాట్ల వెంకటస్వామి అనారోగ్యంతో మృతి. విషయం తెలిసి



కార్మిక సంఘం నాయకులు పరమర్శించి నివాళులు అర్పించారు. పరమర్శించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి తాటికొండ మధు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు వాతల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు నాయిని రామస్వామి, ప్రచార కార్యదర్శి పసుల వెంకటస్వామి, జనగామ టౌన్ కార్యదర్శి గోవిందు రవి, స్టేషన్ ఘనపురం మండల అధ్యక్షుడు మ్యాడబోయిన యాదగిరి, మండల ఉపాధ్యక్షుడు అమ్రాజ్ బాబు, ఘన్ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోనెల రాజ్ కుమార్, గ్రామ ఉపాధ్యక్షుడు కాలకోట విజయ్, గ్రామ ప్రధాన కార్యదర్శి చింత శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి గాదే రాజు గ్రామ కమిటీ మేడ వెంకటస్వామి, మేడ కొమురెల్లి, సింగపురం చంద్రమౌళి, గుర్రం కుమారు, రడపాక లింగయ్య, తాటికొండ లింగయ్య, తాటికొండ కొమురయ్య ఉన్నారు.

# పిపిఈ గురించి అవగాహన

**ఎల్కతుర్తి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం లోని కేశవ పూర్ గ్రామంలో ప్రాజెక్టు ద్వారా గ్రామ నవ నిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం




జమ్మికుంట సౌజన్యంతో గ్రామ రైతులకు రెండు కంటే ఎక్కువ పురుగుల మందులు కలిపి పిచికారి చేయకుండా కాంబినేషన్ పురుగు మందులను వాడాలని అలాగే పిచికారి సమయంలో ఆప్ రామ్ ఆఫ్ హెల్మెట్ షూ ధరించాలని డబల్యూహెచ్ఓ జిహెచ్ఎస్ వారు నిషేధించిన అత్యంత విష పూరితమైన పురుగు మందులను ఏ పంటలు కూడా వినియోగించరాదని అని తెలపడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలో ర్యాలీ గా తిరుగుతూ పిపిఈ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.కె. బీసీఐ ప్రాజెక్టు సిబ్బంది రఘు, మోహన్, అనిల్, రాజేందర్, కార్తీక్, నరేష్, రాకేష్ గ్రామ సర్పంచి సురేష్ రెడ్డి, మల్లారెడ్డి, లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీను, రమణారెడ్డి గ్రామ రైతులు అగ్రికల్చర్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ గెలుపు కోసం

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళలు నడుం బిగించారు. బుధవారం చౌటుప్పల్ నారాయణపూర్, గట్టుప్పల్ కొంపల్లి



గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా జనగామ యాదాద్రి వరంగల్ రూరల్ జిల్లాల అధ్యక్షులు బడికే ఇందిరా, పద్మ నీలం, రమాదేవి అండాలు మాలతిరెడ్డి మాట్లాడుతూ సుస్థిరత పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. మాజీ మంత్రి స్వర్గీయ గోవర్ధన్ రెడ్డి కూతురు స్రవంతిని అత్యధిక మెజార్టీతో తో గెలిపించేందుకు మహిళలు నడుం బిగించాలని కోరారు. బిజెపి టీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. తెరాస, బిజెపి అభ్యర్థులకు డిపాజిట్ రాదు అన్నారు.

## డీఎంహెచ్వో ఆధ్వర్యంలో

# ఎల్కతుర్తి ప్రాథమిక హాస్పటల్లో తనిఖీ

**ఎల్కతుర్తి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డీఎంహెచ్వో ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీటింగ్ ఈ మీటింగ్ లో హాస్పిటల్ సిబ్బందికి సూచనలు ఇస్తూ ఎలాంటి



వ్యాధులు కైనా హాస్పిటల్ సిబ్బంది ముందుండి నివారించేలా సూచనలు ఇచ్చారు ఎల్కతుర్తి మండలం లోని గోపాల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలిసి డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులకు నివారణగా నిలవాలని ప్రజలతో సంబంధం ఎక్కువగా ఉండే ఆశా వర్కర్ లను వీలైనంత అనుబంధం పెంచుకొని గ్రామాలలో ఎలాంటి వ్యాధి లక్షణాలు కనబడిన వెంటనే చికిత్స అందేలా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఇందులో డీఎంహెచ్వో సాంబశివరావు, డాక్టర్ పాషా డిప్యూటీ డిఎంహెచ్ఓ మరియు డిఎల్వో మేడం గీతాలక్ష్మి పీహెచ్సపీహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి పోలీస్ నిర్వహణలో

# వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

- తెలంగాణ పోలీస్ ఆన్లైన్ వ్యాసరచన పోటీ

**ఎల్కతుర్తి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి పోలీస్ నిర్వహణలో వ్యాసరచన పోటీలకు ఆహ్వానం ప్రియమైన తెలంగాణ రాష్ట్ర విద్యార్థిని విద్యార్థులకు విధినిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు తెలంగాణ పోలీస్ నిర్వహించే ఆన్లైన్ వ్యాసరచన పోటీలో తెలుగు ఉర్దూ ఇంగ్లీషు లో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాం. ఇది 2 విభాగాలలో నిర్వహించబడుతుంది. మొదటి భాగం 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులు వ్యాసరచన అంశం "రోడ్డు ప్రమాదాలు నివారించడంలో పౌరుల పాత్ర". మీ వ్యాసాన్ని ఆన్ లైన్ లో సమర్పించడానికి క్రింది పద్ధతిని అనుసరించండి సబ్మిట్ చేయడానికి ఈ క్రింది లింక్ పై క్లిక్ చేయండి. https, forms gle,/y5kk13wkpQyvgfw16మీ పేరు తరగతి మరియు ఇతర వివరాలు నమోదు చేయండి మీ వ్యాసాన్ని పేర్కొన్న ప్రదేశం పదాలు పరిమితికి మించకుండా సమర్పించండి ఈ వ్యాసాన్ని సమర్పించడానికి చివరి తేదీ: 24-10-2022. జిల్లా కమిషనరేట్ ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలనవ్యాసాల కు సంబంధిత పోలీస్ సూపర్డెంట్ పోలీస్ కమిషనర్ లో బహుమతి ప్రధానం చేస్తారు మరి ఆ వ్యాసాలను సంబంధించిన జిల్లా కమిషనర్ అధికారి సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయడం జరుగుతుంది. అన్ని జిల్లా/ కమిషనరేట్ల స్థాయిలలో




బహుమతులు గెలుపొందిన వ్యాసాల లోనుండి ఉత్తమ మూడు వ్యాసాలను రాష్ట్రంలోనే మొదటి మూడు ఉత్తమ వ్యాసాలుగా ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారిక సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయడం జరుగుతుంది.

# ఆడబిడ్డలకు సర్కార్ కానుక కళ్యాణలక్ష్మీ

- అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం

**కొడిమ్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలానికి చెందిన వివిధ గ్రామాల 32 మంది లబ్దిదారులకు 32,03,712 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకె



రవిశంకర్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.... అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక్క లక్ష నూటపదహారు రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉందని అన్నారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని అన్నారు. భారతదేశంలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని కరోనా లాంటి సంక్షోభంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమానికే పెద్ద పీట వేశారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నాడు. పల్లెల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంతో మంచినీటిని అందిస్తున్నామని అందని గ్రామాలకు త్వరలో అందిస్తామని అన్నారు. పల్లెలు పచ్చదనంతో ఉండేందుకు హరితహారం కార్యక్రమం, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది.మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూటిక తీపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ స్వర్ణ, మండల పరిషత్ అధ్యక్షురాలు మేన్నేని స్వర్ణలత, రాజనర్సింగ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, ఫ్యాక్స్ చైర్మన్ లు మేన్నేని రాజనర్సింగారావు, పోలు రాజేందర్, తెరాస మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ ఆర్బిఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేశం, ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షుడు ఊట్కూరి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు గంగుల మల్లేష్ యాదవ్, నేరెళ్ళ మహేష్, రొడ్డ శరత్, బొడ్డు రమేష్, తైదల లక్మణ్, కొత్తూరి స్వామి, కొలాపురం రమేష్, శుఖూర్, భాస్కర్, చెల్ల శీను, పర్లపల్లి ప్రభుదాస్, మల్యాల నరేష్, అబ్రహం, బండపల్లి అంజన్ కుమార్, గుండు రాజ్ కుమార్, అజయ్ రెడ్డి, శంకర్ నాయక్, లింగంపల్లి నరేందర్, అంజి,వినోద్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి పేర గ్రానైట్ తవ్వకాలు ఆపాలి


- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని వానకొండూరు లక్ష్మినరసింహస్వామి గుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ లీజు పేరుతో గ్రానైట్ తవ్వకాలు నిలిపివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం జనగామలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ధర్మాపురం, మాదాపురం హద్దుల్లో గుట్ట పై చెట్లతో పాటు సాగుకు అనువైన ప్రదేశాన్ని జీవనోపాదికి ఉపయోగమైన ఆ భూమిని ఆ పరిసర గ్రామాల ప్రజలకు రైతులకు తెలుపకుండ ప్రభుత్వం గ్రానైట్ తవ్వకాలకు లీజు అనుమతి జారీ చేయడమనేది ప్రజల హక్కులు కాల రాయడమే ఇది సరైంది కాదని అన్నారు. పంటలకు అనువైన భూమిని గుట్ట ప్రాంతం సాకుతో ప్రజల జీవన ఉపాధి అవకాశాలు కొల్లగొట్టడమేనా అని అయన ప్రశ్నించారు. ప్రజల వ్యవసాయ కార్మికుల రైతుల అభిప్రాయం తీసుకోకుండా లీజు ఇవ్వడం శోచనీయం అన్నారు. ఈ విషయం మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు కల్పించుకుని ఈ గ్రానైట్ లీజును ఉపసంహరింప చేయాలని జనార్దన్ డిమాండ్ చేశారు.




# ఆనాటి నేతలను కలుసుకున్న మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** గత కాలం రాజకీయాలు ఆదర్శంగా ఉండేవని, ఆనాటి నేతలు నిజాయితీగా, నిక్కచ్చిగా ఉండేవారని, నాటి నేతలు నేటి వర్తమాన నాయకులకు ఆదర్శమని మాజీ మంత్రి, ఎన్.డీ.ఎమ్.ఏ. మాజీ వైస్ ప్రెసిడెంట్ మర్రిశశిధర్ రెడ్డి అన్నారు. పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలను ఆయన కలుసుకుని, వారి అనుభవాలను పంచుకున్నారు. రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు గ్రహీత ఆర్. సురేందర్ రెడ్డి, టీపీసీసీ ఇంటలెక్చువల్ సెల్ ఛైర్మన్, మాజీ ఎంపీ శ్యాం మోహన్ లతో మర్రి శశిధర్ రెడ్డి భేటి అయ్యారు. 92 ఏండ్ల వయస్సు కలిగిన సురేందర్ రెడ్డి, వరంగల్ జిల్లాలోని ఓ గ్రామ సర్పంచిగా రాజకీయ ఆరంగేట్రం చేశారని, తర్వాత 4 సార్లు పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన ఆయన ఎమ్మెల్యేగా కూడ పనిచేశారని మర్రి శశిధర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సురేందర్ రెడ్డి అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మూడవ లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన ఒకే ఒక ఎంపీ అని ఆయన పేర్కొన్నారు. మూడవ లోక్ సభ 02 ఏప్రిల్ 1962 నుంచి 03 మార్చి 1967 వరకు కొనసాగిందని తెలిపారు.




నాటి తరం రాజకీయ విలువలు నేడు కరువయ్యాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది మంచి పరిణామం కాదన్నారు.

## మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో బొట్ల మంజుల 2 వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూతురు బొట్ల శాంతి, కుమారుడు ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షులు తుంగ కౌశిక్, వెంపటి అజయ్, దేవరాజ్ పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## కెసిఆర్ వైపు అన్ని వర్గాల చూపు

**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):**మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో భాగంగా వివిధ గ్రామాల్లో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్



ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నాయకత్వంలో టిఆర్ఎస్ కనుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఓటేయాలని అభివృద్ధి టీఆర్ఎస్ తోనే సాధ్యమని గ్రామాల్లో వృద్ధులను పిల్లలను మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి డాక్టర్ రాజయ్య కొందరికి పరీక్ష నిర్వహించి మందులను రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కేసిఆర్ కి దక్కిందని, అభివృద్ధిని చూసి ఓర్వలేకబీజేపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలే మునుగోడలో టిఆర్ఎస్ అభ్యర్థి గెలిపిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెరాసా మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, కార్యదర్శి ముసిపల్ విజయ్, మహిళ నియోజకవర్గ ఇన్చార్జి మట్లపల్లి సునీత రాజు, సోషల్ మీడియా రమ్య, తిప్పారపు బాబురావు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై

# వరి ధాన్యం పోస్తే పోలీస్ కేసులు

**హుజూరాబాద్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలంలోని రైతులు వరి కోతలు మొదలైనందున వరికోసిన ధాన్యాన్ని పొలంలోనే ఆరబెట్టుకోవాలి అలా కాకుండా రహదారులపై వరి ధాన్యం పోసి ఆరబెట్టడం వలన రాత్రి సమయాలలో వాహనదారులు ఈ విషయం



తెలియకుండా అట్టి కుప్పల పైకి వాహనాలు పోవడం వలన ప్రమాదాల గురై ప్రాణాలు పోవడం మరియు తీవ్రగాయాలు కావడం జరుగు కావున హుజురాబాద్ మండలంలోని అన్ని రహదారులపై అందులో ముఖ్యంగా పరకాల ఎక్స్ రోడ్ నుంచి కమలాపూర్ వెళ్ళు రహదారిపై అదేవిధంగా హుజరాబాద్ నుంచి జమ్మికుంట వెళ్ళు రహదారిపై సిరిసపల్లి ఎక్స్ రోడ్ నుంచి పోతిరెడ్డి పేట కు వెళ్లే రహదారిపై మరి ధాన్యం పోసిన ఎడల అట్టి వరి ధాన్యం పోసిన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఇలా వరి ధాన్యం పోయడం వలన వాహనదారులు ముఖ్యంగా బైక్ పై వెళ్లేవారు రాత్రి సమయంలో వాటిని గమనించకుండా వాటిపై కి దూసుకెళ్లిన వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురి కావడం తద్వారా తీవ్ర గాయాలు కావడం కొన్ని సందర్భాలలో మరణించడం జరుగుతున్నది కావున ఈ వరి ధాన్యం పోసిన వారు ఎడల కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. మరియు బుధవారం రోజు పరకాల ఎక్స్ రోడ్ నుంచి కమలాపూర్ వెళ్లే దారిపై వరి ధాన్యం పోసిన యజమానులను హెచ్చరించి వారు పోసిన ధాన్యాన్ని తీసి వేయించడం జరిగింది.

## కోజన్ కొత్తుర్, కేశవపూర్ గ్రామంలో

## బీజేపీ నాయకులు సురభి నవీన్ కుమార్ పర్యటన

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మండలంలోని కోజన్ కొత్తూరు, కేశపూర్, గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్న



బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్, మండల పరిషత్ స్కూల్ సందర్శించి స్కూల్ సమస్య పై సంబంధిత అధికారితో మాట్లాడి, ఈ సమస్య ను ఎం.పీ. అర్వింద్ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేసారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సురభి నవీన్ కుమార్, వారితో పాటు ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, భాస్కర్, రమేష్, రాజేందర్, మధు, రామానుజం, శ్రీనివాస్, అనంత్తు సాయికృష్ణ, ప్రణయ్, కపిల్, మని, వెంకట్, అచ్చన్న పాల్గొన్నారు.

# బంకు సిబ్బందిపై దాడి చేసిన నిందితుల రిమాండ్


**సికింద్రాబాద్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మారావునగర్ ఎల్లమ్మ గుడి వద్ద నున్న పెట్రోల్ బంక్ సిబ్బందిపై దాడి చేసిన కేసులో మైనర్ తోపాటు మరో ఇద్దరు నిందితులను



అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ద్విచక్ర వాహనాల్లో పెట్రోలు పోయించుకునేందుకు రాంగ్ క్యూలైన్ లో వచ్చి సిబ్బందితో గొడవపడి కర్రలు, హెల్మెట్లతో దాడి చేసిన ఘటనలో బంకు సిబ్బంది ప్రవీణ్, శ్యామ్ సుందర్ రెడ్డి లతోపాటు కస్టమర్ బాలింత గాయపడిన సంగతి విధితమే. బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనలో దాడికి పాల్పడిన చిలకలగూడ ఫ్రెడేమార్కెట్ కు చెందిన నిందితులు గులామ్ అస్కారీ (35), గులామ్ జావీద్ (33) లపై అటెంప్ట్ మర్డర్ కేసులు నమోదు చేసి బుధవారం రిమాండ్ కు తరలించామని, అలాగే మరో మైనర్ నిందితునికి జ్యూవెనల్ హోంకు అప్పచెప్పినట్లు చిలకలగూడ సీ.ఐ. నరేష్ తెలిపారు.

# సంక్రాంతి బరిలో బాలయ్యచిత్రం

గతేడాది 'అఖండ'తో గ్రాండ్ కంబ్యాక్ ఇచ్చిన బాలయ్య.. ప్రస్తుతం అదే జోష్‌తో గోపిచంద్ మలినేని చిత్రాన్ని చేస్తున్నాడు. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ఇప్పటకే చిత్రం నుండి రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి సంక్రాంతికి రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట.ఈ క్రమంలోనే ఈ సినిమా థియేట్రికల్ హక్కులకు భారీ డిమాండ్ ఏర్పడుతుందట. ఈ చిత్రానికి నైజాంలో రూ.20 కోట్లు, సీడెడ్‌లో రూ.14 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌లో రూ.35 కోట్ల వరకు డిమాండ్ ఏర్పడుతుందట. వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రానికి దాదాపు రూ.80 కోట్ల వరకు బిజినెస్ జరుగుతుందట. ఇదే గనుక జరిగితే బాలయ్య కెరీర్‌లోనే హైయెస్ట్ థియేట్రికల్ బిజినెస్ ఈ చిత్రానికి జరుగుతుంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నాన్-థియేట్రికల్ రైట్స్ రూ.60 కోట్లకు అమ్ముడైనట్లు సమాచారం. ఈ సినిమాకు సుమారుగా రూ.70 కోట్ల వరకు మేకర్స్ బ్జడెట్‌ను కేటాయించారట. ఈ లెక్కన చూసుకుంటే రిలీజ్‌కు ముందే ఈ చిత్రం నిర్మాతలకు డబుల్ ప్రాఫిట్స్‌ను తీసుకొచ్చింది. 'క్రాక్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత గోపిచంద్ మలినేని.. బాలకృష్ణతో సినిమా చేయనుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు టాక్. బాలయ్యకు జోడీగా శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రానికి 'వీర సింహా రెడ్డి', 'రెడ్డి గారు' అనే టైటిల్‌లను పరిశీలనలో ఉంచారట. టైటిల్‌పై అక్టోబర్ 21న క్లారిటీ రానుంది. మైత్రీ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ యాక్టర్ దునియా విజయ్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు.






# అందగత్తెల్లోనూ దీపికకు చోటు

## టాప్ టెన్ అందగత్తెల లిస్టు వేస్తే తొమ్మిదో స్థానం

ఇంట గెలిచి రచ్చ గెలవమంటారు. దీపికా పదుకొనె ఈ రెండూ సాధించింది. ఓవైపు బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా వెలుగుతోంది. మరోవైపు విదేశాల్లో సైతం ఫాలోయింగ్ సంపాదించింది. ఆమె క్రేజ్ ఏ రేంజ్‌లో పెరిగిందంటే.. ప్రపంచంలోని టాప్ టెన్ అందగత్తెల లిస్టు వేస్తే తొమ్మిదో స్థానంలో నిలిచి సెన్సేషన్ సృష్టించింది. ఓ ప్రముఖ హాలీవుడ్ సంస్థ ఈ సర్వే నిర్వహిస్తూ ఉంటుంది. కళ్లు, ముక్కు, పెదవులు, ముఖాకృతి వంటివన్నీ పరిశీలించి మరీ పదిమందిని ఎంపిక చేస్తుంది. అందుకే ఈ జాబితాలో చోటు దక్కడాన్ని గొప్పగా భావిస్తారంతా. ఈసారి చేసిన సర్వేలో బ్రిటిష్ నటి జోడీ కోమర్ ప్రపంచంలోనే అత్యంత అందమైన మహిళగా సెలెక్టయ్యింది. జెండేయా, టేలర్ స్విఫ్ట్, కిమ్ కర్దాషియన్, బెల్లా హదీద్, బియాన్స్, అరియానా గ్రాండ్ లాంటి వారు మిగతా స్థానాల్లో నిలిచారు. 91.22 స్కోర్‌తో దీపిక నైన్త్ ప్లేస్ దక్కించుకుంది. దాంతో ఆమె పేరు అంతర్జాతీయ స్థాయిలో మారుమోగుతోంది. ఇక దీపిక ప్రస్తుతం షారుఖ్ 'పఠాన్'తో పాటు ప్రభాస్ 'ప్రాజెక్ట్ కె'లోనూ నటిస్తోంది. అయితే అతి త్వరలో ఆమె మరో ప్రెస్టీజియస్ తెలుగు సినిమాలో యాక్ట్ చేయబోతోందంటూ వార్తలు వస్తున్నాయి. అది మరేదో కాదు.. మహేష్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కించనున్న అడ్వెంచర్ ఫిల్మ్. జక్కన్న సినిమా అంటే ఏ రేంజ్‌లో ఉంటుందో తెలిసిందే. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్‌ని తీసుకోవాలని ఎ÷-లాన్ చేశారట. ఆల్రెడీ చర్చలు ముగిశాయని, దీపిక ఎస్ చెప్పేసిందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. అఫీషియల్ కన్ఫర్మేషన్ కోసం వెయిటింగ్.



## ఊర్వసివో రాక్షసివో

# సినిమాపైనే శిరీష్ ఆశలు

టాలీవుడ్ యువ హీరో అల్లు శిరీష్‌కు ఇప్పటివరకు భారీ హిట్టు పడలేదు. మధ్యలో 'కొత్త జంట', 'శ్రీరస్తు శుభమస్తు' వంటి సినిమాలకు పాజిటీవ్ టాక్ వచ్చినా, బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాలు సాధించలేక పోయాయి. ప్రస్తుతం ఈయన ఆశలన్ని 'ఊర్వసివో రాక్షసివో' సినిమాపైనే ఉన్నాయి. రాకేష్ శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవంబర్ 4న రిలీజ్ కానుంది. ఇప్పటికే చిత్రం నుండి రిలీజైన పోస్టర్‌లు, టీజర్ సినిమాపై మంచి అంచనాలు నెలకొల్పాయి. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్లను స్టార్ట్ చేసింది. ప్రమోషన్‌లో భాగంగా శిరీష్ తన సినిమాకు సంబంధించిన విషయాలతో పాటు పర్సనల్ విషయాలను కూడా పంచుకున్నాడు. శిరీష్‌కు మహేష్‌బాబు అంటే చాలా ఇష్టమని తెలిపాడు. అంతేకాకుండా తను ఒక అమ్మాయిని ప్రేమించానని, బ్రేకప్ కూడా అయిందని వెల్లడించాడు. ప్రస్తుతం ఈయన నటించిన 'ఊర్వసివో రాక్షసివో' రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో అల్లు శిరీష్‌కు జోడీగా అనుఇమాన్యూయేల్ నటించింది. అనూప్ రూబెన్స్ సంగీత అందించిన ఈ చిత్రాన్ని చిత్రాన్ని జీఏ-2 పిక్చర్స్, శ్రీ తిరుమల ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం కొన్ని కారణాల వల్ల విడుదల వాయిదా పడుతూ వచ్చింది.




# తెలుగులో తోడేలుగా బేడియా

బాలీవుడ్ యంగ్ స్టార్ వరుణ్ ధావన్ మరియు కృతి సనన్ హీరోహీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'బేడియా'. ఇది ఇండియన్ స్క్రీన్ మీద తొలి క్రీచర్ కామెడీ జానర్ మూవీగా పేర్కొనబడుతోంది. అమర్ కౌశిక్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని సౌత్ భాషల్లోకి డబ్బింగ్ చేస్తున్నారు. తెలుగులో 'తోడేలు' అనే పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన మేకర్స్.. టైటిల్ పోస్టర్స్ ని ఆవిష్కరించారు. 'తోడేలు' చిత్రాన్ని జియో స్టూడియోస్ సమర్పణలో మ్యాడాక్ ఫిలింస్ బ్యానర్ లో దినేష్ విజాన్ నిర్మించారు. ప్రచార చిత్రాలతోనే ఈ మూవీ ఆడియెన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. హీరో వరుణ్ ధావన్ ఇండస్ట్రీలోకి వచ్చిన 10 ఏళ్ళు అయిన సందర్భంగా.. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. సర్ ప్రైజింగ్ హారర్ కామెడీ ఎలిమెంట్స్ తో సాగిన ఈ ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. అరుణాచల్ ప్రదేశ్ అడవుల నేపథ్యంగా బేడియా కథ సాగుతుంది. వైల్డ్ యానిమల్ తోడేలు గాయపర్చిన తర్వాత భాస్కర్ (వరుణ్ ధావన్ఙ్) ప్రవర్తనలో అనూహ్య మార్పులు వస్తాయి. అతను ఎందుకలా ప్రవర్తిస్తున్నాడో తెలుసుకునేందుకు అతని ప్రేయసి కృతి సనన్ మరియు స్నేహితులు దీపక్ డోబ్రియాల్ - అభిషేక్ బెనర్జీ ప్రయత్నిస్తుంటారు. అతని వైల్డ్ బిహేవియర్ కు కారణాలేంటో తెలుసుకునే క్రమం అంతా ఆసక్తికర అంశాలతో సర్ ప్రైజింగ్ గా సాగుతుంది. ట్రైలర్ లో వరుణ్ భేదియాగా మారడం.. అలాగే వోల్ఫ్ యాక్షన్ తో ఉన్న ఇతర అంశాల అద్భుతమైన స్నీక్ పీక్ ని చూపుతుంది. ఇందులో ప్రధాన తారాగణం మధ్య మెరిసే కామిక్ కెమిస్ట్రీ కూడా ప్రత్యేకంగా నిలిచింది. అత్యున్నత సాంకేతిక విలువలతో హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్ తో 'తోడేలు' చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తోంది. 'టాప్ గన్ మెర్విక్' 'మోర్టల్ కోంబాట్' 'గాడ్జిలా వెర్సస్ కింగ్' వంటి హాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన వీఎఫ్ఎక్స్ కంపెనీలు ఈ సినిమాకు గ్రాఫిక్స్ డిజైన్ చేశాయి. దర్శకుడు అమర్ కౌశిక్ మాట్లాడుతూ.. 'బేడియా ట్రైలర్ లో మీకు చూపించిన సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ కొన్నే. థియేటర్ లో ఈ సినిమాను బాగా ఎంజాయ్ చేస్తారు. కథ కథనాలు సర్ ప్రైజ్ చేస్తాయి. భయపెడుతూనే నవ్విస్తుంటాయి. ఈ సినిమాను త్వరలో మీ ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది అని చెప్పారు. అమర్ కౌశిక్ గతంలో 'స్త్రీ' మరియు 'బాలా' వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించిన సంగతి తెలిసిందే. 'తోడేలు' ('బేడియా') చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో హిందీ తెలుగు తమిళ భాషల్లోనవంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్రీడీ ఫార్మేట్ లోనూ ఈ సినిమా విడుదలవుతుండటం విశేషం.



## కార్పోరేటర్ల చదువుల

# నేపథ్యంలో తీహార్ కాలేజ్

సొంతవూరు, గల్ఫ్ లాంటి డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలతో ఆకట్టుకున్న దర్శకుడు సునీల్ కుమార్ రెడ్డి.. ఈసారి కార్పొరేట్ కాలేజీ చదువుల నేపథ్యంలో 'తీహార్ కాలేజ్' చిత్రాన్ని తీశారు. మనోజ్ నందన్, ఫణి చక్రవర్తి, కృష్ణతేజ, సోనీ రెడ్డి, మనీషా ముఖ్య పాత్రలు పోషించారు. డాక్టర్ ఎల్.ఎన్.రావు, యక్కలి రవీంద్రబాబు నిర్మించారు. ఈ నెల 28న సినిమా విడుదల. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు మాట్లాడుతూ 'బతకడానికి ధైర్యం ఇవ్వాల్సిన చదువే చావుకు కారణమవుతోంది.ఏ ఒక్క స్టూడెంట్ సూసైడ్ చేసుకున్నా మన ఎడ్యుకేషనల్ సిస్టమ్ ఫెయిలైనట్టే. ర్యాంకుల పోటీలో పడి నలిగిపోతున్న యువత అంతరంగమే మా సినిమా. స్టూడెంట్స్, లెక్చరర్స్, కాలేజ్ మేనేజ్‌మెంట్స్, గవర్నమెంట్‌తో సహా అందరినీ సమన్వయపర్చే ప్రయత్నమిది' అన్నారు. 'చక్కని కంటెంట్, సోషల్ మెసేజ్‌తో వస్తున్న ఈ మూవీ ఫుల్లుగా ఎంటర్‌టైన్ కూడా చేస్తుంది' అన్నాడు మనోజ్ నందన్. హీరోయిన్‌తో పాటు టీమ్ అంతా పాల్గొన్నారు.

# 21 వస్తోన్న ఓరి దేవుడా !




విశ్వక్ సేన్ హీరోగా అశ్వత్ మారిముత్తు తీసిన 'ఓరి దేవుడా' చిత్రంతో మిథిలా పాల్కర్, ఆశా భట్ టాలీవుడ్‌కి పరిచయమవుతున్నారు. ఈ నెల 21న సినిమా విడుదలవుతున్న సందర్భంగా వీరిద్దరూ ఇలా ముచ్చటించారు. మిథిల మాట్లాడుతూ 'నాకు తెలుగు లాంగ్వేజ్ కొత్త. అయితే ఈ మూవీ జానర్‌తో పాటు ఇందులోని క్యారెక్టరైజేషన్ మాత్రం కొత్త కాదు. ఆల్రెడీ నాకు అలవాటైన క్యారెక్టరే కనుక తెలుగు నేర్చుకోవడంపై ఫోకస్ పెట్టా. రీమేక్ అయినప్పటికీ ఒరిజినల్ వెర్షన్‌లోని పాత్రల్ని ఎక్కడా ఫాలో అవ్వలేదు. ఓన్ స్టైల్‌లోనే నటించాం. విశ్వక్, ఆశతో సహా టీమ్ అందరం ఫ్రెండ్స్ అయ్యాం. నా ఫస్ట్ తెలుగు మూవీలోనే వెంకటేష్ గారు నటించడం హ్యాపీ. కానీ ఆయనతో కాంబినేషన్ సీన్స్ లేవు. సౌత్ సినిమాలు ఎక్కువగా చూస్తున్నాను. భవిష్యత్తులో తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను' అని చెప్పింది. ఆశ మాట్లాడుతూ 'మీరా అనే పాత్ర పోషించా. ఒరిజినల్ వెర్షన్ ముందే చూసినప్పటికీ తెలుగులో చాలా మార్పులు చేశారు. కంటెంట్‌తో పాటు లొకేషన్స్, క్యారెక్టరైజేషన్స్ కూడా డిఫరెంట్. తమిళ సినిమా చూసినా కూడా ఈ మూవీ కొత్తగా ఉంటుంది. పూరి జగన్నాథ్ గారికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా కాసేపు కనిపిస్తాను. ఎంతో కీలకమైన సీన్ అది. ఆయనతో కలిసి నటించడం హ్యాపీ. తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నాను' అని చెప్పింది



# అప్పుడే ఓటిటిలోకి స్వాతిముత్యం

టాలీవుడ్ అగ్ర నిర్మాత బెల్లంకొండ సురేష్‌బాబు చిన్న కొడుకు గణెళిష్ 'స్వాతిముత్యం' సినిమాతో సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. భారీ అంచనాల నడుమ అక్టోబర్ 5న రిలీజైన ఈ చిత్రం మొదటి షో నుండి పాజిటీవ్ టాక్ తెచ్చుకుంది. కానీ బాక్సాఫీస్ దగ్గర ఫేయిల్యూర్‌గా మిగిలింది. పోటీగా 'గాడ్‌ఫాదర్', 'ది ఘోస్ట్' చిత్రాలు ఉండటంతో ఈ చిత్రం బ్రేక్ ఈవెన్ సాధించలేకపోయింది. లక్ష్మణ్ కే కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. ఇదిలా ఉంటే ఈ చిత్రం అప్పుడే ఓటీటీలో బాట పట్టింది. ప్రముఖ ఓటీటీ సంస్థ 'ఆహా' తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్‌ను ప్రకటించింది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 28నుండి స్ట్రీమింగ్ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ మూవీ థియేటర్ రిలీజ్‌కు నాలుగు వారాల్లోపే ఓటీటీ బాట పట్టింది. ఈ చిత్రంలో గణెళిష్‌కు జోడీగా వర్ష బొల్లమ్మ హీరోయిన్‌గా నటించింది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ నిర్మించాడు. రావు రమేష్, గోపరాజు రమణ కీలకపాత్రల్లో నటించిన ఈ చిత్రానికి మహతి స్వర సాగర్ సంగీతం అందించాడు. గణెళిష్ ప్రస్తుతం 'నేను స్టూడెంట్ సార్' అనే సినిమాను చేస్తున్నాడు.

## ఓం రౌత్‌కు భారీ గిఫ్ట్..

# అంతా ఉత్తిదేనట

బాలీవుడ్ స్టార్ డైరెక్టర్‌లలో ఓం రౌత్ ఒకడు. రొటీన్‌కు భిన్నంగా సినిమాలు చేస్తూ బాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన దర్శకత్వం వహించిన 'ఆదిపురుష్' విడుదలకు సిద్ధంగాఉంది. ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్ర టీజర్ ఇటీవలే దవిడుదలయ్యింది. తాజాగా టీ సిరీస్ అధినేత భూషన్ కుమార్, ఓం రౌత్‌కు 4 కోట్ల ఫెరారీ కారును గిఫ్ట్‌గా ఇచ్చినట్లు గతరాత్రి నుండి వార్తలు వస్తున్నాయి. అయితే ఇందులో ఎలాంటి నిజం లేదట. ఆ కారు ఓంరౌత్ సొంత కారట. నిర్మాత భూషన్ కుమార్, ఓం రౌత్ ఆ కారు దగ్గర ఫోటోలు దిగారు. దాంతో సోషల్ మీడియాలో గిఫ్ట్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన 'ఆదిపురుష్' మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజైన టీజర్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేసింది. అయితే టీజర్‌కు నెగెటీవ్ టాక్ వచ్చినా.. 24గంటల్లో అత్యధిక వ్యూస్ సాధించిన టీజర్‌గా రికార్డు క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో ప్రభాస్ రాముడిగా కనిపించనున్నాడు. ప్రభాస్‌కు జోడీగా కృతి సనన్ హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ రావణాసురిగా కనిపించనున్నాడు. దాదాపు రూ.500 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రాన్ని దాదాపు 15 భాషల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com